RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 261 శనివారం, ఫిబ్రవరి 07 2026, పేజీలు - 8 వెల : 3/-




## కాంగ్రెస్ బీజేపీలు తెలంగాణకు
# చేసిందేమీ లేదు

- హామీల అమలు పరిపాలన వైఫల్యాలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోంది
- కులమతాల పేరుతో ఓట్లు అడుగుతూ బీజేపీ ఎన్నికలప్పుడు ఓట్లు వేయించుకుంటది
- మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కి ఓటు వేసి కేసీఆర్ మరోసారి సీఎం చేసుకునే ప్రస్థానాన్ని ప్రారంభించాలి
- ఆరు గ్యారెంటీలు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఆ పార్టీని ఓడించాలి
- వేములవాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6/వేములవాడ :** కాంగ్రెస్ పార్టీ, బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో వేములవాడ పట్టణంలో శుక్రవారం నిర్వహించుకుని మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాలపైన విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ పార్టీ దొంగ మాటలతో అధికారంలోకి వచ్చి అడ్డగోలు హామీలు చెప్పి పదవి ఎక్కిన తర్వాత ప్రజల్ని మోసంచేస్తున్నదన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల సందర్భంగా బాండ్ పేపర్ మీద రాసి ఇచ్చి ఆరు గ్యారెంటీలు అన్నింటిని వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పిన విషయాన్ని ఆ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఇచ్చిన బాండ్ పేపర్ ని ప్రజల ముందు చూపిస్తూ కేటీఆర్ మాట్లాడారు. ఈసారి తనకు ఓటు వేయకుంటే చనిపోతానని నాలుగు సార్లు ఓడిపోయినా అని చెప్పి సానుభూతి డైలాగులతో ఆరోజు ప్రజలను మభ్యపెట్టిన ఆది శ్రీనివాస్ ఆ తర్వాత హామీల అమలు నుంచి మొదలుకొని అభివృద్ధి వరకు అడ్రస్ లేకుండా పారిపోయాడన్నారు. మరోవైపు కేవలం మంత్రి పదవి కావాలన్న ఉద్దేశంతో రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకుంటున్న ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గానికి ఏమి చేశారో చెప్పాలన్నారు. ఇస్తామన్న ఆరు గ్యారెంటీలలో కనీసం ఒక్కదాన్నైనా అమలు చేశారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ ఇన్ని రకాల మోసాల తర్వాత, ద్రోహాల తర్వాత కూడా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు మేము చేస్తున్నదే సరైంది అని, ప్రజలు కాంగ్రెస్ కి అనుకూలంగా తీర్పు ఇస్తున్నారని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నదని, హామీల అమలు పైన భవిష్యత్‌లోనూ దృష్టి పెట్టే అవకాశమే ఉండదని కేటీఆర్ హెచ్చరించారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీలు ముఖ్యంగా రూ.4వేల పింఛన్, ఆసరా పింఛన్ నుంచి మొదలుకొని రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, తులం బంగారం రావాలన్నా ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని, అప్పుడే తాము చేస్తున్న మోసాల పైన ప్రజలు కోపంగా ఆగ్రహంగా ఉన్నారన్న విషయాన్ని తెలుసుకుంటుందన్నారు.

## టీజీ ఐసెట్ 2026 నోటిఫికేషన్ విడుదల



**రామగిరి, ఫిబ్రవరి 06 :** టీజీ ఐసెట్ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి తరపున, నల్లగొండలోని ఎంజీయూ నోటిఫికేషన్‌ను వెల్లడించింది. అభ్యర్థులు అధికారిక పరీక్ష అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి. అన్ రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుం రూ.750, రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు రూ.550 చెల్లించాలి. తెలంగాణలో ఎంబీఏ/ఎంసీఏ ప్రవేశాల కోసం ఎంజీయూ, నల్లగొండ మే 13 అలాగే 14 తేదీలలో టీజీ ఐసెట్ 2026 పరీక్షను నిర్వహించనుంది. 25 శాతం అర్హత కటాఫ్‌ను సాధించిన అభ్యర్థులు ప్రవేశ ప్రక్రియకు అర్హులుగా పరిగణించబడతారు. తెలంగాణలో ప్రవేశాల కోసం కేంద్రీకృత కౌన్సెలింగ్ ప్రక్రియను టీజీఎస్‌హెచ్‌ఈ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తుంది. టీజీఐసెట్ ఫలితాలు ప్రకటించిన వెంటనే తెలంగాణ ఎంబీఏ ప్రవేశాల షెడ్యూల్ విడుదల అవుతుంది. ఈ కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, టీఎస్ ఐసెట్ కన్వీనర్, ఎంజియూ రిజిస్టర్ పాల్గొన్నారు.

## తెలంగాణలో పేదరిక నిర్మూలనకు
# సరికొత్త పథకం

**ములుగు, ఫిబ్రవరి 6:** తెలంగాణలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించనున్నట్టు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రకటించారు. కేరళ రాష్ట్రంలో అమలు చేసిన 'కుటుంబశ్రీ' మోడల్‌ను అనుసరిం చి ఈ పథకాన్ని రూపొం దిస్తున్నామని ఆమె తెలిపారు. కేరళలో సర్వే ద్వారా 65 వేల మంది అత్యంత పేదలను గుర్తించి.. వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చినట్లు చెప్పారు. తెలంగాణలోనూ అదే తరహాలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సర్వే చేయించి.. అత్యంత పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామని వివరించారు.



సర్వే తర్వాత ప్రతి కుటుంబానికి వారి అవసరాలకు తగినట్లు సహాయం అందిస్తామని సీతక్క చెప్పారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా చొరవ తీసుకుంటామన్నారు. అంతేకాకుండా.. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు, శ్రీమంతుల సహకారం తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మార్గదర్శకాలు రూపొందించి కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కొత్త పథకం ద్వారా తెలంగాణను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## మరో మూడు నెలల్లో కొత్త
# రాజకీయ పార్టీ ప్రకటన

**హైదరాబాద్:** మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు.



ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢాచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నానన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందన్న కవిత వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి

## కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేస్తారనే కాళేశ్వరం ప్రాజెక్టు
# విచారణను సీబీఐకి అప్పగించాం

- 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారింది
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా నిజామాబాద్‌కు ఏం చేయలేదు
- నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**నిజామాబాద్ :** లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బీజేపీ చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌ను అరెస్టు చేస్తారని కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే ఇంతవరకు అతి లేదు గతి లేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. అసలు కిషన్‌రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు? అని ప్రశ్నించిన సీఎం కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని ధ్వజమెత్తారు. ఎప్పుడో కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి? అని ప్రతిపక్షంపై ప్రశ్నలు సంధించారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఫిబ్రవరి 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా తెలంగాణకు గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నకల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని జిల్లా ప్రజానికాన్ని కోరారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందన్న ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఇందూరుకు ఏం చేయలేదన్నారు. కాళేశ్వరంపై కేంద్రప్రభుత్వం చర్యలు ఏమైయ్యాని బీజేపీని అడుగుతున్నట్లు చెప్పారు. మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్ : నిజామాబాద్ పసుపు బంగారంతో పోటీ పడేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శం అని కొనియాడారు. నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ప్రశంసలు కురిపించారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లోని ప్రాజెక్టుల పూర్తికి, అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నామని సీఎం తెలిపారు. నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నా, 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని అన్నారు. ఒకవేళ నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. నిజామాబాద్ కు ఏం తెచ్చారు : బీజేపీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పరపతి లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదు? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడం లేదని ఆక్షేపించారు. నిజామాబాద్‌కు ఏం తెచ్చారని ధర్మపురి అర్వింద్‌ను అడుగుతున్నట్లు చెప్పారు. తాను అందిరి వాడినని తనకు కులం, మతం లేదని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో అన్నారు. అన్ని మతాలను, కులాలను సమన్వయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్‌కు ధర్మపురి అర్వింద్ ఏం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా స్పందిస్తూ "లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చాం, 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం, గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు."

## మీ భూమిపై ఎవ్వరి కన్ను
# పడకుండా నాదీ రక్షణ

**కర్నూలు, ఫిబ్రవరి 06:** జీవితంలో ఎవరూ మీ భూమి మీద కన్ను వేయకుండా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. క్యూ ఆర్ కోడ్ వల్ల సెల్ ఫోన్‌లో మీ భూమి మీకు కనిపిస్తుందని వివరించారు. తాను నాలుగో సారి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఇప్పటి వరకు తన జీవితంలో ఇన్ని భూ సమస్యలు గతంలో ఎప్పుడూ చూడలేదని తెలిపారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమా నికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజ ముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే రైతు కరోనా సమయంలో సైతం పని చేశారని గుర్తు చేశారు. ఏపీలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నది తన సంకల్పమని స్పష్టం చేశారు. టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకుంటూ వెళ్లాల్సి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు చంద్రబాబు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమలతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. ఓర్వకల్లును తాను అభివృద్ధి చేస్తే.. వాళ్లు సర్వనాశనం చేశారన్నారు. అయినా.. మీ వారసత్వ భూమిపై వైఎస్ జగన్ ఫొటో ఏమిటని రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకే రాజముద్రతో కొత్త పుస్తకాలు ఇచ్చి.. మీకు మళ్లీ హక్కు కల్పించానని వివరించారు. మీ జుట్టు జగన్ తన చేతుల్లో పెట్టుకుని పాలించాడని విమర్శించారు. పిల్లలు స్కూల్‌కి వెళ్లితే.. ఆయన ఫొటో చూడాలి.. పొలానికి వెళ్లితే ఆయన ఫొటో చూడాలనే విధంగా వైఎస్ జగన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ దుర్మార్గుడి ఫొటో చూడాల్సిన పని ప్రజలకు ఏముందని ఆయన ప్రశ్నించారు. నూటికి 80 శాతం భూ సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. లక్ష ఎకరాల ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూముల రికార్డుల్లో పెట్టారని మండిపడ్డారు. తాడేపల్లె సమీపంలో 10 ఎకరాల ప్రైవేట్ భూమిని హెలిప్యాడ్‌గా మార్చుకున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆగడాలను ఈ సందర్భంగా ఎండగట్టారు. 70 ఏళ్ల రికార్డున్న ఆ భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులు మార్చారని తెలిపారు. రాజకీయ లబ్ధి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమాలు, దుర్మార్గాలు చేశారని వైసీపీ అగ్రనేతల ఆగడాలను సీఎం చంద్రబాబు బహిర్గతం చేశారు.

## అదే నిజమైతే రాజీనామా చేస్తా

**సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 6:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే



పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, మరుసటి రోజు మాత్రమే సీఎం వచ్చారన్నారు. కంపెనీ రూ.25 లక్షలు ఇచ్చినా.. రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను గుర్తుచేస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచుతామని బాండ్ పేపర్‌పై రాసిచ్చినా అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి కోసం కేసీఆర్ ఇచ్చిన లక్షా 116 రూపాయల కంటే రేవంత్ తులం బంగారం అదనంగా ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఫ్రీ బస్సు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని.. పురుషుల బస్సు ఛార్జీలను డబుల్ చేశారని విమర్శించారు. ఇస్నాపూర్‌లో గత రెండేళ్లలో గజం రోడ్డు కూడా వేయలేదని, చిన్న డ్రైనేజీ కూడా కట్టలేదన్నారు. కరోనా సమయంలో కేసీఆర్ ప్రజలను కాపాడారని హరీశ్ రావు పేర్కొన్నారు.

## ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి
# హిందువు బాధ్యత



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ ధర్మ రక్షణపై సోషల్ మీడియా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి భక్తుడికీ తన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేస్తూ ఆయన ఒక సంచలన పోస్ట్‌ను పంచుకున్నారు. సాధారణంగా హిందువులు తమ దేవుళ్లను ఎవరైనా అవమానించినప్పుడు ఆ బాధను వ్యక్తిగతంగానే అనుభవిస్తూ, ఎవరు చేసిన కర్మను వారే అనుభవిస్తారనే ఉదాసీన వైఖరితో ఉంటారని, అయితే ఈ ధోరణి ఇకపై మారాలని ఆయన పిలుపునిచ్చారు. మనం కులాలు, ప్రాంతాలు, భాషల పరంగా విభజించబడి ఉన్నప్పటికీ, మనమంతా నమ్మే హిందూ ధర్మం ఒక్కటేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మన విశ్వాసాలను ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మౌనంగా ఉండటం సరికాదని, భక్తులుగా మాత్రమే కాకుండా ధర్మ రక్షకులుగా కూడా గొంతెత్తాలని ఆయన సూచించారు. తన సందేశం ఏ ఇతర మతాలకు వ్యతిరేకం కాదని, స్వధర్మాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఆయన వివరించారు. దేవుడిపై భయం, ధర్మంపై గౌరవం ఉన్న ప్రతి హిందువు ఇకపై బాధ్యతాయుతంగా స్పందించాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్ల అభివృద్ధికి మంజూరైన నిధులు





**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీ వాసులు కలిసారు.
సీసీ రోడ్డు మంజూరుకు
ఈసీ నగర్ -- ?58 లక్షలు
డీసీ కాలనీ -- ?44 లక్షలు
శ్రీ సాయి గణేష్ నగర్ -- ?24 లక్షలు నిధుల కేటాయింపు కు గాను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి కాలనీ పెద్దలు, కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు మంజూరుతో కాలనీ వాసుల రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని వారు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే చొరవకు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి గారు భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ గౌడ్, ఒడయ్య, రవితో పాటుదప్పు గిరి, కాసుల అనంత్ రాజ్, సతీ రెడ్డి, కోలా నరేష్, వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్, బిక్షపతి, పద్మిని, బొడిగే రాజు, కడియాల బాబు, శ్రీకాంత్ రెడ్డి,
పీ. మోహన్ మూర్తి, కె. రమణ్ కుమార్, బాల్‌రాజ్, మల్లేష్, శేఖర్, ప్రసాద్, రామకృష్ణ రెడ్డి, నరసింహ రెడ్డి, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలకు చిన్నారుల స్వరం...ఈ సి ఐ ఎల్ రాధిక చౌరస్తాలో అవగాహన కార్యక్రమం..



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** రాధిక చౌరస్తాలో గౌతమ్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలతో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ లింగారెడ్డి, ఏఎస్ఐ నర్సింలు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఎలా పాటించాలి, రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాహనదారులు నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా తయారవుతారని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం రాధిక చౌరస్తాలో వచ్చిన ప్రజలను ఆకట్టుకుని ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంపీ శేషు కుమారి, పి పి టి ఇంచార్జ్ శ్వేతా రెడ్డి, టీచర్లు అశ్విని, రష్మీ, సహాన, ఉషా, కోమల్, జితేందర్, నరేష్, పి. ఈ. టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘాట్కేసర్ సర్కిల్ డి సి వాణి రెడ్డి,అధికారులు.. నాగారం పై ఓ కన్నేయ్యాండీ.

**-- పచ్చదనం పరిశుభ్రత కాగితాలపైనేనా..**

**-- ఫుట్ పాత్ లు ప్రజల కోసంమా..వ్యాపారాల అడ్డాలా..**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని నాగారం ప్రాంతంలో ఫుట్‌పాత్‌లు అంటే నడిచేందుకు ఉన్నాయా?
లేదా కార్లు, బైక్ ల అమ్మకాల కోసమా? షోరూమ్‌ల పార్కింగ్‌లా?
అన్నా సందేహం నాగారం డివిజన్ ప్రజల్లో నెలకొంది.
బైకులు ఫుట్‌పాత్‌లపై పెట్టడంతో
100 నెంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.
పోలీసులు వచ్చి తాత్కాలికంగా లోపలికి జరిపించి వెళ్లారు.
? కానీ సమస్య అక్కడితో ఆగలేదు.
? శుక్రవారం మరింత దారుణంగా
లి మారుతి కార్ షోరూమ్ వారు కూడా ఫుట్‌పాత్‌ను పూర్తిగా ఆక్రమించి కార్లు పెట్టారు.లి
పాదచారులకు ఒక్క అంగుళం కూడా చోటు లేకుండా చేశారు.
వృద్ధులు ,చిన్న పిల్లలు ,మహిళలు సామాన్య పాదచారులు అందరూ ఫుట్ పాత్ పై నడవలేక రోడ్ల మీద దిగాల్సిన పరిస్థితి




నెలకొంది. ఇది ప్రమాదానికి ఆహ్వానంగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఫుట్‌పాత్‌లను వ్యాపారా సంస్థలు ఆక్రమించడం సరి కాదు. ఫుట్‌పాత్ అనేది ప్రజల కోసం అనేది అందరూ




గమనించాలని, మరియు నాగారం నుండి ఈ సి ఐ ఎల్ మెయిన్ రోడ్డు లో నీ నాలా కు ఇరువైపుల పచ్చదనం పరిశుభ్రత లో బాగంగా నాలా ఫెన్సింగ్ కు ఏర్పాటు చేసినా మొక్కలు కూడా ఎండిపోయాయి. వాటి కి నీరు, మెంటనెన్స్ కూడా సరిగా లేక పచ్చదనం పూర్తిగా ఎండీ పోయింది. ఘాట్కేసర్ గ్రేటర్ హైదరా బాద్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి,అధికారులు నాగారం డివిజన్ లో పలు సమస్యలపై తక్షణం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని గంద్ర కమలాకర్ టీం జేఏసీ, మరియు ప్రజలు,నాయకులు, కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**వస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్/.**
సికింద్రాబాద్ మండల పరిధిలోని కంటోన్మెంట్ ప్రాంత 19 మంది లబ్ధిదారుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 1,00,116/- రూపాయల చొప్పున ప్రభుత్వం నుంచి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మంజూరు అయ్యాయి. శుక్రవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సికింద్రాబాద్ తహసీల్దార్ పాండు నాయక్



తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సహాయం చేస్తుందని, వివాహం చేసి ఆడపిల్లల తల్లిదండ్రులు అప్పులు పాలు కావొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చెక్కులను విడుదల చేసి పేదల పక్షపాతిగా నిలుస్తుందని అన్నారు. ఈ చెక్కులు సకాలంలో రాని వారు తనను సంప్రదిస్తే అధికారులతో మాట్లాడి త్వరితగతిన చెక్కులు మంజూరు అయ్యేలా చూస్తానని చెప్పారు.

## మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ అభ్యర్థి కీ మద్దతుగా ప్రచారం.లో బి.జె. పి. సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి



**మేడ్చల్ జిల్లా :** ఎల్లంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న శ్రీ రంగవరం గ్రామం లో ఉన్న 17 వ వార్డు మరియు 18 వ వార్డు లోని భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు తలారి ప్రవీణ్,కుమ్మరి చందర్ గార్ల ను బలపరుస్తూ కమలం ?? పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. బోయిని పల్లి 119 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ తిరుపతి యాదవ్ మాట్లాడుతు బి జె పి. అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలస్తారని ధీమా వ్యక్తం చేసారు. తాము ఎక్కడకి వెళ్లిన అపురూప స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి సత్యమూర్తి వేణుగోపాల్ రెడ్డి రమేష్ అంజన్న శ్రీ రంగవరం గ్రామ మాజీ సర్పంచ్ పోచయ్య కంటెస్టెడ్ అభ్యర్థులు ప్రవీణ్ చందర్ మరియు స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రచారం లో పాల్గొనడం జరిగింది

# ఉప్పల్ కాంగ్రెస్ పార్టీలోకి ఎం పి ఆర్ ఆధ్వర్యంలో చిలకనగర్ మైనారిటీల భారీ చేరికలు





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో చిలకనగర్ డివిజన్ జాయిద్ నగర్, కళ్యాణ్ పూరి, బ్యాంక్ కాలనీ, అజ్మత్ నగర్, మరియు బీరప్ప గడ్డ, మైనార్టీ మహిళలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చిలకనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు. ఇందిరమ్మ పాలనలో బడుగు బలహీన వర్గాలతోపాటు , మైనారిటీ లకు కాంగ్రెస్ పార్టీ పెద్దా పిటా వేస్తుంది అని ఉప్పల్ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో చేరినవారు చిలకనగర్ డివిజన్, మైనార్టీ మహిళలు ఉజ్మా జఫర్ , జాఇన్బ బేగం , సబియా సుల్తానా,సుమయ్యా, గౌసియా బేగం, రజియా, ఆశ్ర ఫాతిమా , సైదా ఫాతిమా, సైదా హుంరః, శిరిఖ , నస్రీన్, ఫిర్దోస్, అకథేర్, ముంతాజ్ బేగం , అరఫా బేగం, రజియా, సుల్తానా, అరఫా ఉన్నీసా , నాజిమ , రజియా , సిల్తున, సహీన్ , ఘోటస్య ,షానాజ్, నూరి, ముస్కాన్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో చిలకనగర్ డివిజన్ ఇంచార్జ్ ఆకిటి ఆగం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు, రాజేష్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి బాల్రాజ్ ముదిరాజ్ , బొట్టు రాజు , సందీప్,మహేందర్ ముదిరాజ్,అమరేశ్వరి ,సుశీల మైనారిటీ నాయకులు ఫహీమ్ మరియు, మంచాల రఘు, శ్రీ రాములు, మొయినుద్దీన్, అమర్, సత్యం,రాధా కృష్ణ, శంకర్ , జగదీష్, జంగయ్య, శ్రవణ్, టైలర్ శ్రీను , బాలు, కిరణ్, టైలర్ బాలరాజ్, రాములు, పల్లె రమేష్, రాము, శైలు, వంశీ కృష్ణ , గీత, జ్యోతి, షబానా, మరియు చిలకనగర్ నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు నిర్మాణం పనులు ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి ఫిబ్రవరి 06 (వాస్తవ తెలంగాణ)**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి హిల్స్, పీజేఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్, మొగులమ్మ బస్తీ, తారక రామ నగర్, మహాత్మ గాంధీ నగర్, రైతు బజార్ రోడ్డు, జయశంకర్ కాలనీ, ఈస్ట్ సాయి నగర్ ,వెస్ట్ సాయి నగర్ కాలనీలలో రూ. 1 కోటి 12 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి



శంకుస్థాపన చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. పి ఏ సి చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం ఆల్విన్ కాలనీ డివిజన్ పలు కాలనీలలో రూ. 1 కోటి 12 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణం20 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం జోరు





**సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్**
సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇంటింటి ప్రచారం చేస్తున్న మునిపల్లి సత్యనారాయణ అంజమ్మ కాంగ్రెస్ పార్టీ పరిపాలన వార్డులలో ఘన స్వాగతం పలికారు ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది ప్రజలు తమ వెంట ఉంటామని అన్నారుకొనియాడారు గతంలో వారి కి మునిపల్లి సత్యనారాయణ అంజమ్మ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# శంకర్ పల్లి మండలం మోకిలా తండా సర్పంచ్ వర్త్య శాంతమ్మ సస్పెండ్

**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;**శంకర్ పల్లి మండలం మోకిలా తాండ గ్రామ సర్పంచ్ వర్త్య శాంతమ్మ ను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 25 డిసెంబర్ 2 0 2 5 నాడు గ్రామపంచాయతీ ఆస్తులు అయినటువంటి గ్రామపంచాయతీ ప్రహరీ గోడ, మెయిన్ గేట్, గ్రామపంచాయతీ టాయిలెట్స్, మరియు ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇది చట్ట ప్రకారం ఒక గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తన యొక్క విధులను దుర్వినియోగం పరచడమే అన్నారు. ఒక సర్పంచ్ గా ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ఉందని అలా చేయకుండా తన కుమారుడు వత్య బాబు నాయక్ అతని అనుచరులు ఈ యొక్క దురాగతాలను చేసినందుకు సర్పంచ్ వర్త్య శాంతమ్మను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఫిబ్రవరి 5 నాడు ఉత్తర్వులు జారీ చేశారు.

# రెడ్డి కాలనీ అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తా



**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని రెడ్డి



కాలనీలో జైలు నుండి నో అబ్జెక్షన్ వచ్చే విధంగా కృషి చేసి స్టాము వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కోసం కోటి 26 లక్షల నిధులు ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంజూరు చేయించి నందుకు గాను కాలనీ వాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రెడ్డి కాలనీ లో ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాలనీకి సంబంధించిన ఇతర మౌలిక సదుపాయాలు, సమస్యలపై కూడా ఎమ్మెల్యే తో సానుకూలంగా చర్చించగా, వాటి పరిష్కారానికి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.రెడ్డి కాలనీ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ సహకరిస్తున్న ఎమ్మెల్యే కి మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని రెడ్డి కాలనీ వాసులు అన్నారు.తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి :16వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి జైపాల్ రెడ్డి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి 16వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి జైపాల్ రెడ్డి కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నే బొంతపల్లి గ్రామ అభివృద్ధికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరిందని ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు ఉండేదని గుర్తు చేశారు బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నేడు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రచారంలో భాగంగా ఎనిమిదవ వార్డు సూచనల మేరకు ఎనిమిదో వార్డులో భూగర్భ జలాలను కాపాడుతాచట్టాన్ని ఆశ్రయిస్తా ఎనిమిదో వార్డు ప్రజలకు న్యాయం చేస్తా

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఎనిమిదవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ అండదండలతో ఎనిమిదవ వార్డు ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. 8వ వార్డు సమస్యలను పరిష్కరించేందుకు జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం చేస్తా- 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చింటూ గౌడ్. ఎనిమిదో వార్డులో ఉన్న ప్రజా సమస్యలను ప్రచారంలో భాగంగా తెలుసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎంత దూరమైనా వెళ్తా 8వ వార్డులో భూగర్భ జలాలను కాపాడుతా అవినీతి పరులకు తగిన బుద్ధి చెబుతాఎనిమిదో వార్డులో ఎనిమిదవ వార్డు ప్రజల అండదండలతో వారి సమస్యలను పరిష్కరించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తా ఈ గెలుపు ఎనిమిదో వార్డు ప్రజలదే అని తెలియజేశారు. ప్రచారంలో భాగంగా ఎనిమిదవ వార్డు ఇంచార్జ్ చింటూ గౌడ్ మాట్లాడుతూ



8వ వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తూచా తప్పకుండా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గం రాష్ట్ర కార్యవర్గం పనిచేస్తుందని ఎనిమిదో వార్డు ప్రజల అభివృద్ధికి శ్రీ తూర్పు జయప్రకాశ్ రెడ్డి అండదండలు ఉంటాయని తెలియజేశారు. ఇట్టి తరుణంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ 8వ వార్డు ప్రజలే దేవుళ్ళు అని కొనియాడుతూ వారికి సేవ చేయడానికి వాళ్ళ కష్టాలు తీర్చడానికి సంపూర్ణ కృషితో చట్టాన్ని అనుసరించి తూర్పు జయప్రకాష్ రెడ్డి అండదండలతో ఎనిమిదో వార్డు అభివృద్ధిని సాధిస్తామని తెలియజేశారు. 8వ వార్డు ప్రజల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఎనిమిదవ వార్డు ప్రజలు సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ గారిని అఖండ విజయంతో గెలిపిస్తామని సంతోషంతో వ్యక్తం చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం, నవాజ్, వసీం, షరీఫ్, రజాక్, మరియు కాంగ్రెస్ పార్టీ మహిళామూర్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేకాట రాయులను అరెస్టు చేసినటాస్క్ ఫోర్స్ పోలీసులు

**- రూ18,600 నగదు, 5మొబైల్ ఫోన్లు స్వాధీనం**



**వాసవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు )**
మెదక్ జిల్లా కూల్చారం మండలం పరిధిలోని రాంపూర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి 5గురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు .తెలిపారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంపూర్ అటవీ ప్రాంతం లో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేశారు. ఈ దాడిలో 5గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ18.600 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారు బోలా శేఖర్, కత శ్రీనివాస్, మస్కరి శ్రీశైలం,గుమ్మడి సురేష్, మ్యాకల యాదగిరి పోలీసులు గుర్తించారు. వారిని కూల్చారం పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ .మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి చర్యల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# పదవీకోసం కాదు 14 వ వార్డు లో సేవచేయడం కోసం వస్తున్న

**- 14 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పోతరాజ్ రచనా దన్ రాజ్...**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
తూప్రాన్ మున్సిపాలిటీలోని 14వ వార్డులో శుక్రవారం వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పోతరాజు రచనా ధనరాజ్ ఇంటింటి ప్రచారంలో జోరు పెంచారు .తూప్రాన్ పట్టణంలో బిఆర్ఎస్



ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గడిచిన రెండేళ్ల ఆరు నెలలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని ఓటర్లకు పూస గుచ్చినట్లు వారు వివరించారు. అభ్యర్థి పోతరాజు రచన ధనరాజ్ కు మద్దతుగా వార్డు ఇంచార్జి ఆంజనేయులు గౌడ్, శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సత్యనారాయణ గౌడ్ లు కలిసి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని వార్డు ఓటర్లు ఇక్కడ స్వయంగా చెప్పడం కోసం మెరుపు.కల్లబొల్లి హామీలతో గద్దెనెక్కి గత ప్రభుత్వంలో ఉన్న సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిందన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ల ఆధ్వర్యంలో గత ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెట్టిందనే విషయాన్ని ఓటర్లకు నాయకులు గుర్తు చేశారు.కార్యక్రమంలో వట్టూరు సర్పంచ్ శ్రీనివాస్ ,వార్డ్ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు కొండల్ రెడ్డి, వేణు, గడ్డం శేఖర్ , కృష్ణ, జయరాములు, లక్ష్మణ్, పరమేష్ గౌడ్ ,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.**గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోనాయిపల్లి గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందాడు.ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కోనాయిపల్లి గ్రామానికి చెందిన యువకుడు గుంటి నవీన్ అలియాస్ లడ్డు (35) తన బంధువులు శుక్రవారం చనిపోవడంతో అంత్యక్రియలకు వెళ్లాడు.అనంతరం తన బైక్ పై తిరిగి వస్తుండగా మార్గమధ్యలో కాళ్లకల్ మైకో కంపెనీ వద్ద గుర్తుతెలియని వాహనం వెనుక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.కాగా మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పదో వార్డ్ లో దూసుకుపోతున్న కార్

**- మున్సిపల్ పదో వార్డులో అభ్యర్థి షేక్ గౌసియా హుస్సేన్ బిఆర్ఎస్ కు అపూర్వ స్పందన**

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరన్న గూడెం పదో వార్డ్ అభ్యర్థి షేక్ గౌసియా హుస్సేన్ వీరన్న గూడెం ఎన్నికల ఇంచార్జ్ మాజీ వైస్ ఎంపీపీ మంజుల వెంకటేష్ గౌడ్ ఇంటింటి ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను కోరారు కేసీఆర్ నాయకత్వంలో పల్లెల నుండి పట్నం వరకు అభివృద్ధి పదంలో కొనసాగాయని నేడు కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉన్నాయని



అన్నారు ఇకనైనా ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఫయాజ్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు



తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సురబీ నాగేందర్ గౌడ్ ఇంటింటి ప్రచారం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు నుంచి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురబీ నాగేందర్ గౌడ్ శుక్రవారం ఉదయం ఆ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రెండు సార్లు సర్పంచిగా ఒకసారి ఎంపీటీసీగా చేసిన అనుభవం తనకు ఉందని ఈసారి 17వ వార్డులో బీసీ జనరల్ రావడం మున్సిపల్



చైర్మన్ పదవి బీసీ జనరల్ అవకాశం రావడం తో ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించి నట్లయితే అధిష్టాన వర్గం సీనియర్ గా అనుభవం ఉన్న నాకు అవకాశం కలిపిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు అనంతరం అయన ప్రజలను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీకి మద్దతు కోరారు.ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ ఎంపిటిసి సురభి సువర్ణ, అశోక్ గౌడ్ ఆంజనేయులు సతీష్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ భాగ్య లక్ష్మీనారాయణ మహిళలు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా ఆదరించి ఓటు వేయండి: మున్సిపల్ 10 వార్డు అభ్యర్థి మమత వేణు





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరన్న గ్రామంలో 10 వార్డు మున్సిపల్ అభ్యర్థి పోన్న బోయిన మమతా వేణు ఎన్నికల బరిలో నిలిచి శుక్రవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుస్తూ గతంలో సర్పంచ్ గా కోట్లాది రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధి చేశారని గుడి బడి తోపాటు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో తన పాత్ర ఉందని గ్రామ ప్రజలు అభివృద్ధి చేసిన వారికి మున్సిపల్ ఎన్నికలు పట్టం కట్టాలని మిగిలిపోయిన సమస్యలను కూడా తాను కౌన్సిలర్గా గెలిచిన వెంటనే సమకూరుస్తానని ఆయన మీడియా ముఖంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మమత,కుమార్ , రాజు , గణేష్ , యాదగిరి , మోహన్ , ఫక్రుద్దీన్ షరీఫ్ ,ఆనంద్ ,వెంకటేష్ ,అశోక్, లక్ష్మీనారాయణ , యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి నాయకుడిలా కాదు సేవకుడిలా పని చేస్తా

**13 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి :దేవత సాయికిరణ్**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ అభ్యర్థి ప్రముఖ న్యాయవాది దేవత సాయికిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికి మార్పుకోసం ఒక అవకాశం ఇవ్వాలని తూప్రాన్ మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దేవత సాయి కిరణ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆస్తుల కోసం రాజకీయాలకు వచ్చిన వారికీ, అభివృద్ధి కోసం వచ్చిన వారికీ మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. మోడీ నాయకత్వం లో కేంద్రం లో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి ని చూసి తనకు ఓటు వేయాలని అన్నారు. 13వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ ల సమయంలో హంగామా చేసే పార్టీలను నమ్మి మోసపోవద్దని అన్నారు. బీజేపీ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ వ్యక్తి అభివృద్ధి పార్టీ కాదు అని ప్రజల అభివృద్ధి పార్టీ అని అన్నారు. అవినీతి లేని అభివృద్ధి కోసం బీజేపీ కి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారం లో మహిళలు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# ఆదరించండి సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దుతా





**4 వ వార్డు అభ్యర్థి రాథోడ్ జైపాల్**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** నాలుగో వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పొడి చేస్తున్నాను గెలిపించండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని నాలుగో వాడు బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి రాథోడ్ జైపాల్ తెలిపారు. వార్డుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ హాయంలో తూప్రాన్ ను అభివృద్ధి చేసిందని తనని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హోటల్ హామీ ఇస్తున్నారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థిస్తున్నారు. నాలుగో వార్డ్ ఎస్ టి కి కేటాయించడంతో ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గెలుపు దిశగా బీజేపీ అభ్యర్థి గిద్దె విజయ లక్ష్మి

**- 20 వ వార్డ్ బీజేపీ అభ్యర్థి గిద్దె విజయ లక్ష్మి కి మద్దతుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రచారం**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధి బొంతపల్లి 20 వ వార్డ్ అభ్యర్థి గిద్దే విజయ లక్ష్మి కి మద్దతుగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపాలిటీల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ పీఠంపై బీజేపీ జెండాను ఎగరవేసేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలున్న కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలోగిద్దే కనిష్క,బింద,జి,భావన, బిజెపి నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోజురోజుకు పెరిగే హనుమంతుడు- పైకప్పు లేకుండా 1500 ఏళ్లుగా నిలిచిన ఆలయం!



: రామభక్త హనుమాన్ ఎందరికో ఆరాధ్యదైవం. ఒక్క హనుమంతుని పూజిస్తే సీతారామలక్ష్మణులు, శివుడు, శనీశ్వరుడు అందరి అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం. అందుకే ఆంజనేయస్వామి ఆలయం లేని ఊరు ఉండదు. హనుమంతుడికి దేశంలో అనేక ప్రసిద్ధి చెందిన దేవాలయాలున్నాయి. అలాంటి దేవాలయాల్లో ఒకటి తమిళనాడు రాష్ట్రంలో నామక్కల్ జిల్లాలో ఉంది. ఈ కథనంలో నామక్కల్ హనుమాన్ ఆలయ విశేషాలు తెలుసుకుందాం.

నామక్కల్ హనుమాన్ ఆలయం ఎక్కడుంది?తమిళనాడులోని నామక్కల్ జిల్లాలోని నామక్కల్ కొండ దిగువన ఈ ఆంజనేయ స్వామి ఆలయం వెలసి ఉంది. నామక్కల్?లో నిలువెత్తు రూపంలో ఆంజనేయస్వామి భక్తులతో పూజలను అందుకుంటున్నాడు. ఇక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం దాదాపు 20 అడుగుల ఎత్తులో ఉంటుంది.స్థల పురాణంపూర్వం హిరణ్యకశ్యపుని సంహారం తర్వాత నరసింహ స్వామి ఈ ప్రాంతంలో హనుమంతునికి దర్శనమిచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఇక్కడ ఆంజనేయ స్వామికి ఎదురుగా నరసింహ స్వామి విగ్రహం కూడా ఉంటుంది. నామక్కల్?లో హనుమ స్వయంభువుగా వెలసినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.రోజురోజుకు పెరిగే హనుమఈ హనుమాన్ ఆలయానికి పైకప్పు లేకపోవడం విశేషం. ఒకవేళ ఎవరైనా పైకప్పు నిర్మించదలచినా అది కూలిపోవడం, మధ్యలో ఆగిపోవడం జరిగేది. అందుచేత ఇక ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అంతేకాకుండా ఆంజనేయ స్వామికి ఎదురుగా ఉన్న లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి కూడా పైకప్పు లేకపోవడం వల్ల కూడా ఆంజనేయ స్వామి ఆలయానికి కూడా లేదని కొందరు అంటారు. ఇవన్నీ కాకుండా ఇక్కడ వెలసిన హనుమాన్ విగ్రహం రోజురోజుకు పెరుగుతున్నందున కూడా హనుమాన్ ఆలయానికి పైకప్పు వేయడం సాధ్యం కాదని ఆలయ అర్చకులు అంటారు.

ఆలయ చరిత్రనామక్కల్?లోని దేవాలయం సుమారు 1500 ఏళ్ల ఘన చరిత్ర కలిగి ఉంది. నామక్కల్ కోట దిగువ భాగంలో ఉన్న ఈ ఆలయంలో నరసింహ స్వామి ఆలయానికి సుమారు వంద మీటర్లు ఎదురుగా హనుమాన్ ఆలయం ఉంటుంది. ఈ దేవాలయంలో ప్రధాన ఆకర్షణ ఆంజనేయ స్వామి విగ్రహం. నమక్కల్ హనుమాన్‌గా ప్రసిద్ధి చెందిన ఈ ఆంజనేయుడు చేతులు జోడించి లక్ష్మి నృసింహ స్వామి, సాలగ్రామం వైపు తిరిగి నమస్కరిస్తున్న భంగిమలో ఉంటాడు. ఆంజనేయుడి విగ్రహం నరసింహ స్వామి మూర్తికి అభిముఖంగా ఉండటం విశేషం.ఇతర ఉపాలయాలునామక్కల్ ఋర్గాన్ని 16 వ శతాబ్దంలో రామచంద్ర నాయకర్ నిర్మించారు. నామగిరి కోటగా పిలువబడే ఈ్కోటకు ఇరువైపులా ఉన్న గుహలలో నరసింహ స్వామి, రంగనాథ స్వామి ఆలయాలు ఉన్నాయి. కొండరాయితో మలచిన విగ్రహాలు కావటంతో అవి నేటికి చెక్కు చెదరకుండా భక్తులకు దర్శనమిస్తున్నాయి. ఈ కొండలలో ఎనిమిది కొలనులు ఉన్నాయి. వీటిలో అన్ని కాలాల్లోనూ విరిసిన తామర పువ్వులు ఉండడం విశేషం.

పూజోత్సవాలునామక్కల్ హనుమాన్ ఆలయంలో రోజుకు నాలుగు సార్లు ఆలయ ఆచారాలు నిర్వహిస్తారు. ఉదయం 8:00 గంటలకు కలసంధి , మధ్యాహ్నం 12:00 గంటలకు ఉచికల పూజ, సాయంత్రం 6:00 గంటలకు సాయరక్ష , రాత్రి 8:45 గంటలకు అర్ధజామ పూజ. ప్రతి ఆచారానికి అలంకారం, నైవేద్యం, దీప ఆరాధన అనే మూడు దశలు ఉంటాయి. అలాగే హనుమాన్ జయంతి, శ్రీరామనవమి వంటి పర్వదినాలు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు. అలాగే ప్రతి మాసంలో హనుమంతుని జన్మ నక్షత్రమైన పూర్వాభాద్ర నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి.ఎలా చేరుకోవాలితమిళనాడు తమిళనాడులోని నామక్కల్ జిల్లా నుంచి సేలం వెళ్లే మార్గంలో ఉన్న ఈ ఆలయానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల నుంచి రవాణా సౌకర్యాలున్నాయి.నామక్కల్ హనుమ దర్శన ఫలంచెడు అలవాట్లు, వ్యసనాలతో ఇబ్బంది పడేవారు నామక్కల్ హనుమాన్ ఆలయాన్ని దర్శించవచ్చు. ఇక్కడి హనుమంతుని శక్తి ఎంతటి దుర్వ్యసనాల నుంచైా బయట పడేస్తుందంట!మనం కూడా నామక్కల్ హనుమాన్ ఆలయాన్ని దర్శిద్దాం. హనుమంతుని అనుగ్రహంతో కార్యసిద్ధిని, శత్రుజయాన్ని పొందుదాం.

జైశ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# గడ్చిరోలి ఎన్‌కౌంటర్.. కామారెడ్డికి చెందిన మావోయిస్ట్ ప్రభాకర్ మృతి..!



**మహారాష్ట్ర**లోని గడ్జిరోలిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ పార్టీ కీలక నేత నేలకొరిగారు. పోలీసుల కాల్పుల్లో కామారెడ్డికి చెందిన మావోయిస్తు ప్రభాకర్ (గ్రాతీఘఎష్ట్రుఘుఝతీ) మృతి చెందారు. గడ్చిరోలి డివిజనల్ అధిపతిగా ఉన్న ప్రభాకర్‌పై రూ.50 లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు.కేంద్రం తలపెట్టిన 'ఆపరేషన్ కగార్'తో మావోయిస్ట్ పార్టీ కీలక నేతలను కోల్పోతోంది. ఇప్పటికే దండకారణ్యంలో జరిగిన పలు ఎన్‌కౌంటర్లో ప్రముఖ మావోయిస్టులు నంబాల కేశవరావు, హిడ్మా తదితరులు అసువులు బాయగా.. ఇప్పుడు గడ్చిరోలీ డివిజన్ అధిపతి ప్రభాకర్ సైతం మృతి చెందారు. భమ్రగడ్ తాలూకా ఫడేవా అటవీ ప్రాంతం శుక్రవారం నుంచి పోలీసులు, మావోయిస్టుల మధ్య జరుగుతున్న ఎదురుకాల్పుల్లో ఆయన మరణించారు. ఈ ఎదురు కాల్పుల్లో ఒక పోలీస్ కూడా ప్రాణాలు విడిచారని సమాచారం.

# హోరెత్తుతున్న ఎన్నికల ప్రచారం

**పరకాల(వరంగల్):** మునిసిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం హోరెత్తుతోంది. అభ్యర్థులు గెలుపు కోసం ఓటర్లను ఆకర్శించడానికి రకరకాల ఎత్తులు ప్రదర్శిస్తున్నారు. మైకులు, కళాకారుల ఆట పాటలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ నెల 11న పోలింగ్ జరగనుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ముఖ్య నాయకులు తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి స్థానికంగా ఉంటూ ప్రచారం చేస్తున్నారు.కొందరు స్వతంత్ర్య అభ్యర్థులు కూడా ప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతీ మునిసిపాలిటీ గెలుచుకోవాల్సిందే అని ఎమ్మెల్యేలకు, నాయకులకు దిశానిర్దేశం చేయడంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పట్టణంలో పట్టు నిలుపుకుంటే కేడర్‌లో జోష్ పెరుగడం వల్ల కేడర్‌ను కాపాడుకుని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సులభం అవుతుందని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు భావిస్తున్నాయి. దీంతో



ప్రధాన పార్టీల నాయకులు ప్రచారానికి పదును పెంచుతున్నారు. కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులు బల నిరూపణకు పోటీ పడి ప్రజలను ప్రచారానికి తీసుకెళ్తున్నారు. ప్రచారానికి వెళ్తే ఒక్కొక్కరు రూ. 200 నుంచి 500 వరకు ముట్టచెబుతున్నారు. మరికొన్నిచోట్ల రూ. 200 ఇవ్వడంతో పాటు చికెన్, బిర్యాని కూడా పంపిణీ చేస్తున్నారు. కార్నర్ మీటింగులకు ఓటర్లను తరలించే కొందరు నాయకులకు వారి గ్రూప్ సంఖ్యను బట్టి రూ5000 నుంచి రూ20000వరకు ముట్టచెబుతున్నారు. ప్రత్రప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసు కుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతున్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్టచెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉండ దంతో పార్టీలు ఎన్ని ఎత్తులు వేస్తాయో, ఎవరు ఎటు జంప్ అవు తారో ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

# భాగ్యనగరంలో రెచ్చిపోయిన నేపాలీ గ్యాంగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 :** జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధి నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు(జీరెచ్చిపోయారు. ఆ ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలను దొంగలు దోచుకెళ్లారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాచ్‌మన్‌కు మత్తు మందు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందగిరి హిల్స్‌లోని ఓ ఇంట్లో దోపిడీ దొంగలు విలువైన బంగారు ఆభరణాలను చోరీ



చేశారు. రూ.20 లక్షలు విలువ చేసే బంగారం, డైమండ్స్ దోచుకెళ్లారు. నిందితుల కోసం నాలుగు ప్రత్యేక బృందాలను పోలీసులు ఏర్పాటు చేశారు. నందగిరి హిల్స్ నుంచి జూబ్లీ చెక్ పోస్ట్ వరకు సీసీ టీవీలను పరిశీలించారు. మొదటగా.. ఆ ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉన్న వాచ్‌మన్‌కు మత్తుమందు కలిపి ఇచ్చారు. ఆ తర్వాత ఆయన ఆపస్మారక స్థితిలోకి వెళ్లేలా చేశారు. వాచ్‌మన్ మత్తులోకి జారుకోగానే దొంగలు ఇంట్లోకి చొరబడ్డారు. ఇంటి లాకర్‌లోని బంగారు ఆభరణాలు మొత్తం ఎత్తుకెళ్లారు. ఈ చోరీ కేసులో నలుగురు నేపాలీలను ప్రధాన అనుమానితులుగా భావిస్తున్నారు పోలీసులు.దొంగల కోసం గాలింపు బాధితుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. దొంగల కదలికలను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దొంగలు నగరం విడిచి వెళ్లకుండా విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లలో ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు సమాచారం. గతంలోనూ ఈ తరహా నేరాలకు పాల్పడిన పాత నేరస్థుల జాబితాను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. నగరంలో నేపాలీ గ్యాంగ్‌ల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా పని మనుషులు, వాచ్‌మెన్‌లను నియమించే సమయంలో వారి ఆధార్ కార్డులు, పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# నేను జాతరకు దూరంగా ఉండలేదు

**హనుమకొండ:** మేడారం జాతరకు తాను దూరంగా ఉన్నానని జరుగుతున్న ప్రచారాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి మంత్రి కొండా సురేఖ తిప్పికొట్టారు. హనుమకొండ పబ్లిక్‌గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో మేడారం హుండీల లెక్కింపును ప్రారంభించిన అనంతరం మీ డియాతో మాట్లాడారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి జాతరకు రాకుండా ఎలా ఉంటాన్నారు. పను ల ఒత్తిడి వల్ల ఒకటీ రెండు సార్లు మాత్రమే రాలేద ని చెప్పారు. తాను ఎప్పుడూ ఇద్దరు తల్లులు గద్దెపైకి వచ్చిన తర్వాతే వస్తానన్నారు. దీనిని ఆసరా చేసుకొని కొందరు రాలేదన్న ప్రచారం చేశారని అన్నారు.ఎవరు కూడా అమ్మవార్ల దగ్గర రాజకీయం చేయరన్నారు. ఇన్ని కోట్లు ఖర్చు పెట్టి, ఇంత కష్టపడి గద్దెలను కట్టిన తర్వాత మేం రాజకీయం ఎందుకు చేసుకుంటామన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేశామన్నారు. కనుకనే గద్దెల నిర్మాణం జరిగిందన్నారు. ఎక్కడ, ఏ చిన్న అభిప్రాయ భేదం, చర్చ జరగలేదన్నారు. ఇంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్మాణం చేసినప్పుడు ప్రతిపక్షాలు సానుకూలంగా మాట్లాడాలని, కానీ విమర్శించడమనేది వారి



విజ్ఞతకే వది లేస్తున్నానన్నారు.పెరగనున్న హుండీ ఆదాయ ఈసారి మేడారం జాతర ఆదాయం పెరిగే అవకాశం ఉందని మంత్రి సురేఖ తెలిపారు. జాతరకు గతంలో కన్నా కోటిమంది ఎక్కువగా వచ్చారని, దీనితో ఆదాయం కూడా పెరగవచ్చునన్నారు. వాస్తవంగా 50లక్షల మంది అదనంగా వస్తారని అంచనా వేశామని, తల్లుల గద్దెలను సుందరీకరించడం వల్ల అనుకున్నదానికన్నా ఎక్కువ మంది భక్తులు వచ్చారన్నారు. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో సహజంగానే జాతరలో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. కోట్లాది మంది భక్తులు ఉప్పెనలా వచ్చినప్పుడు ఇలాంటివి జరగడం సహజమని, ప్రతి పక్షాలు దీన్ని రాజకీయం చేయాలని ప్రయత్నించారన్నారు. అయి నా కూడా జాత ర ప్రశాంతంగా జరిగిందని మంత్రి చెప్పారు. తల్లుల గద్దెల వద్ద కొన్ని రాళ్లు ఊడి చెదిరిపోయాయని, వాటిని త్వరలోనే పునర్మించి, ఇక ముందు అలా జరగకుండా ఉండేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటాన్నామన్నారు. భక్తులు ఎప్పుడైనా వచ్చి తల్లులను దర్శనం చేసుకునేలా, వారు అక్కడ బస చేసేలా మరిన్ని ఏర్పాట్లు చేయాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అన్నారు. సీఎం ఆలోచన మేరకు గద్దెల పనులను పునఃప్రారంభిస్తామని తెలిపారు. హుండీల సంఖ్య పెరిగినందువల్ల లెక్కింపునకు ఎక్కువ రోజులు పట్టవచ్చునన్నారు. జాతరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, పొరుగు రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ఎన్ఆర్ఐలు పెద్ద సంఖ్యలో వచ్చారని, దీనితో హుండీల్లో పెద్దమొత్తం విదేశీ కరెన్సీ కూడా కానుకల రూపంలో పడ్డాయని మంత్రి చెప్పారు.

# బాబోయ్ పులి వరంగల్ జిల్లా కుందారంలో పాదముద్రల గుర్తింపు

**లింగాలఘణపురం(వరంగల్):** మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి బయలుదేరిన మగ పులి లింగాలఘణపురం మండలం కుందారం శివారుకు చేరుకున్నట్లు అటవీశాఖాధికారులు గుర్తించారు. బుధవారం రాత్రి కుందారం శివారులో సంచరించినట్లు స్థానిక రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో లింగాలఘణపురం



ఎస్సై బండి శ్రవణ్‌కుమార్ వణ్యప్రాణుల సంరక్షణా విభాగానికి సమాచారాన్ని చేరవేశారు. దీంతో గురువారం నాడు కుందారం చేరుకున్న అటవీశాఖాధికారులు పులి తిరిగిన ప్రదేశాన్ని పాదముద్రల (పగ్ మార్క్స్) ఆధారంగా పరిశీలించి పులి సంచరిస్తున్నట్లు నిర్ధారించారు.వారం పదిరోజులుగా యాదాద్రిభువనగిరి, సిద్ధిపేట జిల్లాలో సంచరించిన పులి.. తాజాగా రెండు రోజుల కిందట జనగామ జిల్లాలోకి ప్ర వేశించింది. మొదట బచ్చన్నపేట మండలంలోకి ప్రవేశించి తిరిగి యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు, శారాజీపేట మీదుగా జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం జీడికల్ నుంచి బుధవారం నాటికి కుందారం శివారులోకి ప్రవేశించింది. అప్పటికే పగ్‌మార్క్స్ ద్వారా పులి ట్రాకర్‌ను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కచ్చితమైన కదలికలను తెలుసుకునేందుకు కెమెరా ట్రాప్స్, థర్మల్ డ్రోన్స్‌తో అన్వేషిస్తుండటం గమనార్హం.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు మూడు వారాల్లోగా నిర్ణయం తీసుకోండి అసెంబ్లీ స్పీకర్‌కి సుప్రీంకోర్టు ఆదేశం

**ఢిల్లీ, ఫిబ్రవరి 6 :** తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు (విచారణను సుప్రీంకోర్టు మూడు వారాల పాటు వాయిదా వేసింది. న్యాయస్థానంలో ఈరోజు జరిగిన విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌లతో కూడిన ధర్మాసనం.. బీఆర్ఎస్ , బీజేపీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వద్ద విచారణ ప్రస్తుతం కొనసాగుతోందని కోర్టుకు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి మరో మూడు వారాల సమయం కావాలని ఆయన కోరారు.సుప్రీంకోర్టు స్పందన.అసెంబ్లీ స్పీకర్‌కు ఇప్పటికే తగినంత సమయం ఇచ్చామని గతంలోనే గుర్తు చేసిన



ధర్మాసనం, ఈసారి స్పీకర్ నిర్ణయం పాజిటివ్‌గా (సానుకూలంగా) ఉండాలని స్పష్టం చేసింది. సింఘ్వీ విన్నపాన్ని మన్నిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ తీసుకున్న నిర్ణయాల పూర్తి సమాచారాన్ని సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.పిటిషన్ దాఖలు చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి .బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా ఈ వ్యవహారంలో స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను స్పీకర్ అమలు చేయలేదని మహేశ్వర్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన దాఖలు చేసిన ఈ ధిక్కరణ పిటిషన్‌ను కూడా ప్రధాన పిటిషన్‌తో కలిపి విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మూడు వారాల గడువులోగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది. కోర్టు పర్యవేక్షణలో ఉన్న ఈ కేసు తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# కౌన్సిలర్ అభ్యర్థి హామీలు.. పెళ్లికి రూ.25వేలు.. ఆడ పిల్ల పుడితే రూ.10వేలు, మగ బిడ్డ జన్మిస్తే రూ.5వేలు




**సుల్తానాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందడి కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తయ్యింది. ఇక ప్రచారంలో అభ్యర్థులు బిజీగా ఉన్నారు.. ఓటర్లను ఆకట్టుకునేందుకు హామీలతో సిద్ధమ య్యారు. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కనిపించిన హామీల సిత్రాలు.. ఈసారి కూడా మొదలయ్యాయి. ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు వినూత్నమైన హామీలతో ముందుకు వచ్చారు. పెద్దపల్లి జిల్లాలోని ఓ మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థి ప్రకటించిన హామీలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డు నుంచి ఆల్ ఇండియా ఫ్వార్డ్ బ్లాక్ పార్టీ తరపున అభ్యర్థిగా గొట్టం మహేష్ పోటీలో ఉన్నారు. అయితే తనను గెలిపించాలంటూ ఓటర్లను కోరుతూ కొన్ని హామీలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించారు. తనను కౌన్సిలర్‌గా గెలిపిస్తే సొంత డబ్బుతో ఈ హామీలను నెరవేరుస్తానని చెబుతున్నారు మహేష్. అంతేకాదండోయ్.. తాను కౌన్సిలర్‌గా గెలిస్తే అమలు చేయబోయే పనుల్ని ఓ బాండ్‌పేపర్‌పై రాసి మరీ విడుదల చేయడం విశేషం. తాను గెలిస్తే.. పెళ్లి చేసుకునే యువతులకు రూ.25,016 ఇస్తానని ప్రకటించారు. అంతేకాదు ఆడ పిల్ల పుడితే రూ.10,016, మగ పిల్లాడు పుడితే రూ.5,016 ఇస్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ తాను ఈ హామీలను అమలు చేయకపోతే తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించడం కొసమెరుపు. ఈ హామీలన్నీ రాసిన బాండ్ పేపర్‌తో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తున్నారు మహేష్.

# కాంగ్రెస్ పార్టీలో నా మెడ నరకాలని చూస్తున్నరు సీనియర్ నేత జీవన్‌రెడ్డి భావోద్వేగం

**జగిత్యాల :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్నికల్లో తన వర్గానికి సీట్లు కేటాయించకుండా పక్కకు పెట్టడంపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయంగా తన మెడ నరకడానికి కాంగ్రెస్ పార్టీలో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తన భుజాలుగా ఉన్న వ్యక్తులను తనకు దూరం చేశారని చెప్పారు.పార్టీ మారితే రాళ్లతో కొట్టమని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ప్రచారం సందర్భంగా పార్టీకి చెందిన మహిళలు, కార్యకర్తలతో ఆయన తన బాధను చెప్పి కన్నీళ్లు పెట్టుకున్నారు. దాంతో వారు జీవన్‌రెడ్డిని ఓదార్చారు. మున్సిపాలిటీలో తాము మీ వర్గాన్ని గెలిపించి తీరుతామని చెప్పారు. కాగా చట్టసభలకు ఏ పార్టీ తరపున గెలిస్తే ఆ పార్టీలోనే ఉండాలని గతంలో రాహుల్‌గాంధీ చెప్పిన విషయాన్ని జీవన్‌రెడ్డి




గుర్తుచేశారు.రేవంత్ రెడ్డి ఆయన పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో చెప్పారని, కానీ ఆయనే పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. వేరే పార్టీల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వాళ్లను ఓటుతో కొట్టాలని తాను అంటున్నానని చెప్పారు. తన వర్గం వారికి కాంగ్రెస్ సీట్లు నిరాకరించడంతో కొన్ని వార్డుల్లో స్వతంత్ర్యులుగా బరిలో దిగిన తన వర్గం వారి తరఫున జీవన్‌రెడ్డి ప్రచారం చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వర్గాన్ని పక్కనపెట్టి.. తనతోపాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని చెబుతున్నారని, కానీ కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లోనే ఉన్నా అంటూ సంజయ్ కాంగ్రెస్ జెండాను ఎత్తుకుపోయాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో దొంగలు పడ్డారని వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో కొత్తగా వాహనం కొనుగోలు చేసేవారికి పండగే.. 2% అదనపు పన్ను రద్దు!

**హైదరాబాద్, ఫిబ్రవరి 6** తెలంగాణ ప్రజలకు శుభవార్త.. రెండో వాహనం కొనుగోలు చేసేవారికి ఊరట దక్కనుంది. రాష్ట్రంలో ప్రజలు రెండో వాహనం కొనుగోలు చేసేవారికి 2% అదనపు లైఫ్‌ట్యాక్స్ నుంచి త్వరలోనే రిలీఫ్ ఇవ్వనుంది. ఈ మేరకు రవాణాశాఖ 2శాతం పన్ను ఎత్తివేతపై ప్రతిపాదన చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది అంటున్నారు. తెలంగాణలో ప్రతి ఏటా 7 లక్షల వరకు కొత్త బైకులు.. అలాగే కార్లు 2.57 లక్షల వరకు కొనుగోళ్లు ఉంటున్నాయి. వీటిలో రెండోసారి 1.91 లక్షల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఇలా రెండో వాహనం కొనుగోలు చేసేవారు అదనంగా లైఫ్‌ట్యాక్స్ చెల్లిస్తున్నారు.రెండో వాహనం కొనుగోలు చేసేవారు 2శాతం లైఫ్ ట్యాక్స్ కడుతున్నారు. ఉదాహరణకు ఎవరైనా రూ.1.20 లక్షల విలువైన బైక్ కొనుగోలు (రెండో వాహనం) చేస్తే అదనంగా 2% లైఫ్‌ట్యాక్స్ కింద రూ.2,400 కడుతున్నారు. ఇలా చూస్తే తెలంగాణ రవాణాశాఖకు ప్రతి ఏటా రూ.80 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. అయితే ప్రభుత్వం అదనంగా ఉన్న 2శాతం లైఫ్ట్ ట్యాక్స్‌ను రద్దుకు నిర్ణయం తీసుకుంది.. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలపై భారం తగ్గుతుంది అంటున్నారు. అయితే ఈ 2శాతం లైఫ్‌ట్యాక్స్ రద్దుకు సంబంధించి అధికారికంగా ఉత్తర్వులు రావాల్సి ఉంది.

# బీజేపీ మేనిఫెస్టో విడుదల కోతులు, కుక్కల బెడద నివారణతోపాటు కీలక హామీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 6 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. పురపోరులో కమలనాథులు కదనరంగంలోకి దూకారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలిచేందుకు కమలం పార్టీ కసరత్తు చేస్తోంది. ఢిల్లీ నేతలను మోహరించి.. గల్లీల్లో జెండా పాతేందుకు వ్యూహాన్ని రచిస్తునా న్నరు. 60 శాతానికి పైగా మున్సిపాలిటీలు తమవే అంటోంది కమలం పార్టీ. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను అధికారికంగా విడుదల చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలను రాజకీయంగా కీలకంగా భావిస్తున్న భారతీయ జనతా పార్టీ, ఈ ఎన్నికల ద్వారా ప్రజల్లో తన బలాన్ని చాటాలని వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ఎన్నికల మేనేజ్‌మెంట్‌లో తనదైన ముద్ర వేసేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే



ప్రత్యేక బృందాలను రంగంలోకి దించింది. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్, మహారాష్ట్ర మంత్రి ఆశిష్ షెలార్‌తో పాటు కో-ఇన్‌ఛార్జులు అశోక్ పర్నామి, రేఖా శర్మ ఇప్పటికే రాష్ట్రంలో మకాం వేశారు. క్షేత్రస్థాయిలో అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచార వ్యూహాల వరకు అన్నీ తానై చూస్తున్నారు షెలార్. గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌గా పనిచేసిన షెలార్.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందంటూ ఇప్పటికే ఛార్జ్ షీట్ విడుదల చేసింది. కేంద్రం ఇచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులతోనే పట్టణాల్లో అభివృద్ధి సాధ్యమవుతోందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులను పక్కదారి పట్టిస్తో ఓందని కమలనాథులు అంటున్నారు. ప్రధాన అంశాల్లో కోతులు, కుక్కల బెడద నివారణను చేర్చారు.మేనిఫెస్టో ప్రధాన హామీలు:పన్నుల పెంపు లేదు, వారం రోజుల్లో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు, బస్తీ దవాఖానలు, స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి, క్లీన్ సిటీ, గ్రీన్ టౌన్.100 శాతం డ్రైనేజీ , దేవాలయాల రక్షణ, మహిళల రక్షణ.

# టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకరణ



**తిరుమల, ఫిబ్రవరి 6:** తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్రశుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నేడు ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారుసీఎంకు ధన్యవాదాలు: రవిచంద్రఅనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు( ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారుతిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ నిర్వర్తించనున్నారు రవిచంద్ర

# బాలకృష్ణ నియోజకవర్గంలో కాల్పుల కలకలం నిందితుడిపై పోలీసుల ఫైరింగ్



**అమరావతి, ఫిబ్రవరి 6:** శ్రీ సత్యసాయి జిల్లాలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ కవాడి నాగేంద్రను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులపైనే దాడికి దిగిన అతడిని కాల్పులు జరిపి మరీ అదుపులోకి తీసుకున్నారు. 2024లో హిందూపురం చిలమత్తూరులో అత్తాకోడళ్లపై గ్యాంగ్ రేప్ కేసులో నాగేంద్ర నిందితుడిగా ఉన్నాడు. దాదాపు 40 కేసుల్లో నిందితుడిగా ఉన్న అతడు.. పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. చిలమత్తూరు అటవీ పరిసర ప్రాంతాల్లో ఉన్నట్టు తెలియడంతో.. పోలీసులు అరెస్ట్ చేయడానికి వెళ్లగా వారిపై దాడికి తెగబడ్డాడు.పోలీస్ సిబ్బందిపై నాగేంద్ర కత్తితో దాడి చేయడంతో.. రవి అనే కానిస్టేబుల్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే అదనపు సిబ్బందితో కలిసి సీఐ ఆంజనేయులు అక్కడకు చేరుకుని నిందితుడిని పట్టుకునేందుకు గాలింపు ముమ్మరం చేశారు. ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు.. నాగేంద్రపై కాల్పులు జరిపారు. నిందితుడి కాళ్లపై తుపాకీ పేల్చి ఎట్టకేలకు అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. అత్తాకోడళ్లపై గ్యాంగ్ రేప్ కేసు.. ట్రయిల్‌లో ఉన్నప్పటి నుంచి నాగేంద్ర పరారీలో ఉన్నాడు. అతడిపై ఆంధ్రా, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో సుమారు 70 కేసులు ఉన్నాయి. కేవలం ఏపీలోనే నాగేంద్రపై 40 కేసులు ఉన్నట్టు తెలుస్తోంది. కరుడుగట్టిన నేరస్థుణ్ని వెంటాడి మరీ పోలీసులు అరెస్ట్ చేశారు. స్వయంగా జిల్లా ఎస్పీ పర్యవేక్షలో నిందితుడిని అరెస్ట్ చేసేందుకు కొద్ది నెలలుగా పోలీసులు ప్రయత్నాలు చేపట్టారు. చివరకు ఈరోజు నాగేంద్రను అరెస్ట్ చేశారు. నిందితుడిపై ఉన్న అనేక కేసుల్లో విచారణ పూర్తిచేసి శిక్షలు పడేలా పోలీసులు చర్యలు తీసుకోనున్నారు.

# ఇబ్రహీంపట్నంలో జగన్ అభిమానుల హల్‌చల్



**విజయవాడ, ఫిబ్రవరి 06:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలో శుక్రవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన జగన్ ఫెక్సీలకు ఆయన అభిమానులు చేతులు కోసుకుని రక్త తిలకం దిద్దారు. అలాగే బైట్ స్టంట్లతోపాటు 'జై జగన్, సీఎం సీఎం జగన్' అంటూ పెద్దఎత్తున నిదానాలు చేశారు. వారిని నిలువరించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. వారి ప్రయత్నాలను ఆపే క్రమంలో.. జగన్ అభిమానులు గుంపులు గుంపులుగా పోలీసుల మీదకు దూసుకెళ్లారు. దీంతో ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. మరోవైపు జోగి రమేశ్‌తోపాటు పలువురు నేతలు అక్కడే ఉన్న అభిమానులను కట్టడి చేయకపోవడం గమనార్హం.ఇంకోవైపు ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి వద్ద జగన్ కాన్వాయ్‌లో ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన అంబులెన్సు ఇరుక్కుపోయింది. ఈ విషయాన్ని వైసీపీ శ్రేణులు పట్టించుకోలేదు. దాదాపు అరగంటపాటు కాన్వాయ్‌లోనే అంబులెన్స్ ఇరుక్కుపోవడంతో.. రోగితోపాటు వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాంతో రోగి బంధువులు స్వయంగా రంగంలోకి దిగి.. ట్రాఫిక్‌కు క్లియర్ చేసి అంబులెన్స్ ముందుకు వెళ్లేలా మార్గం సుగమం చేశారు. వైసీపీ శ్రేణుల వ్యవహారశైలిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇబ్రహీంపట్నంలోని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్‌ను ఈ రోజు వైఎస్ జగన్ పరామర్శించనున్నారు. అందుకోసం ఉదయం 10.30 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి ఇబ్రహీంపట్నంకు భారీ కాన్వాయ్‌తో వైఎస్ జగన్ బయలుదేరారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్తున్నట్టుగా జగన్ పర్యటనలు



**అమరావతి, ఫిబ్రవరి 6:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని టీడీపీ ఎంపీ అప్పలనాయుడు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే జగన్.. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జోగి రమేష్ ఇంటికి వెళ్తున్నారని అన్నారు. సభ్యసమాజం తలదించుకునే విధంగా మాట్లాడిన వ్యక్తుల ఇంటికి పరామర్శకు వెళ్తున్నారని మండిపడ్డారు. జగన్ పర్యటనలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయని ఎంపీ ధ్వజమెత్తారు.ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా జగన్ పర్యటనలు సాగుతున్నాయని ఎంపీ అప్పలనాయుడు విమర్శించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతుంటే.. దానికి జగన్ ఆటంకం కలిగిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. జగన్ పర్యటనలపై ప్రజలు విసుక్కుంటున్నారని.. వైసీపీ నేతలు బూతు పురాణాలు తగ్గించాలని కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఏదో ఆధ్యాత్మిక కార్యక్రమానికి వెళ్తున్నట్టు జగన్ తన పర్యటనలు చేస్తున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సమాజానికి మార్గదర్శకంగా రాజకీయ నేతలు ఉండాలని హితవుపలికారు.

# మా ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

**విజయవాడ, ఫిబ్రవరి 6 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ విజయవాడ పర్యటనపై కీలక వ్యాఖ్యలు చేశారాయన. జగన్ పర్యటనకు తామెప్పుడూ ఆటంకం కలిగించమని స్పష్టం చేశారు. శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వీరాంజనేయ స్వామి హాజరై మాట్లాడారు.జగన్ పర్యటన వల్ల ప్రజలు ఇబ్బంది పడొద్దు..జగన్ పర్యటన వల్ల ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని మంత్రి చెప్పుకొచ్చారు. మాజీ సీఎం పర్యటన వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వంపై బురదజల్లితే చూస్తు ఊరుకోమని హెచ్చరించిన ఆయన.. జగన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఎక్కువసేపు ఆపించద్దని సీఎం చంద్రబాబు తమను ఆదేశించారని.. ప్రజల సౌఖ్యమే మనకు కావాలని చెబుతారని మంత్రి ప్రస్తావించారు. జగన్ పెళ్లిళ్లు, ఫంక్షన్ల వద్ద కూడా తమ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు



చేస్తూ రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ తన బుద్ధి మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలి..2047 నాటికి ఇండియా అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి అభివృద్ధి చెందిన దేశంగా మారాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు. 'ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో మనం రెండో స్థానంలో ఉన్నాం. జీడీపీలో మూడో స్థానంలో చేరబోతున్నాం. మనమిత్ర, ఆదర్ సెంటర్స్, మీ సేవ వంటి టెక్నాలజీ మొత్తాన్ని మన శాఖ ద్వారా ఇంప్లిమెంటేషన్ చేస్తున్నాం. ప్రభుత్వానికి సంబంధించిన సుమారు 100 సేవలను మేము అందిస్తున్నాం. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఈ సేవలు అందిస్తున్నాం. వీటి తనిఖీల కోసం కోసం సుమారు 70 నుంచి 100 మంది సిబ్బంది కేటాయిస్తున్నాం. లోపాలు సరిదిద్ది సక్రమమైన మార్గంలో ప్రజల కోసం సరైన సేవలు అందిస్తాం. కొత్త సిబ్బందికి ఓరియెంటేషన్ ప్రోగ్రాం ద్వారా ట్రైనింగ్ ఇస్తున్నాం. క్వాలిటీ వర్క్ చేయించుకోవడానికే ఇంత మంది సిబ్బందిని కేటాయిస్తున్నాం. ప్రభుత్వం నుంచి అందే పథకాలు అందుతున్నాయో లేదో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం' అని మంత్రి తెలిపారు.

# ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం

**కర్నూలు, ఫిబ్రవరి 6 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా 'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని, రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో హర్షాతిరేకాలను కలిగించింది.ప్రభుత్వ స్టాళ్ల పరిశీలన.గ్రామసభా ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులు, గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నా రు. భూ హక్కులు, భూ రికార్డుల తదితర అంశాలపై అధికారు లకు పలు సూచనలు చేశారు.ఆర్థిక లెక్కలపై అసహనం..ఈ సంర్భంగా జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి ఆర్థిక లెక్కలపై సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. 'తలసరి ఆదాయం వివరాలన్నీ ముందుగానే నేను చదువుకొని వచ్చాను' అని పేర్కొంటూ, కాకి లెక్కలు కాకుండా కరెక్ట్ డేటా ఇవ్వాలని జిల్లా



కలెక్టర్ సిరికి సీఎం చంద్రబాబు స్పష్టంగా సూచించారు. అధికారులు సమగ్ర అవగాహనతో, బాధ్యతగా సమాచారం ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా ఆర్థిక అంశాలపై పూర్తి అవగాహన ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సరైన డేటా, స్పష్టమైన విశ్లేషణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.బుడగ జంగాలపై కీలక ప్రకటనబుడగ జంగాల అంశంపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని గతంలోనే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించానని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాల్సి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు రిజర్వేషన్లు మినహా అందే అన్ని ప్రయోజనాలు బుడగ జంగాలకూ అందేలా నిన్ననే సంతకం చేశానని వెల్లడించారు. బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చేంత వరకు వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.రైతులకు భరోసా..'మీ భూమి -- మీ హక్కు' కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని సీఎం చంద్రబాబు తెలిపారు. భూ రికార్డులు స్పష్టంగా ఉంటే రైతులకు భద్రత, ఆర్థిక స్థిరత్వం వస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జగన్ గుంటూరు టూర్ పలువురు వైసీపీ నేతలపై కేసులు

**గుంటూరు, ఫిబ్రవరి 06:** వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గుంటూరు పర్యటన సందర్భంగా పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీస్ యాక్ట్ 30ను ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించారని ఆరోపిస్తూ ఈ చర్యలు తీసుకున్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడ పర్యటనలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మాజీ మంత్రి జోగి రమేశ్ నివాసంపై ఇటీవల జరిగిన దాడి పరిణామాల నేపథ్యంలో ఆయనను పరామర్శించాలని జగన్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ తరఫున భరోసా ఇచ్చేందుకు జగన్ ఈ పర్యటన చేపట్టినట్లు సమాచారం. పోలీసులు జారీ చేసిన నిబంధనలను అతిక్రమించకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు వైసీపీ వర్గాలు ఈ నిర్ణయం తీసుకున్నాయని వార్తలు వస్తున్నాయి.విజయవాడ వారధి మీదుగా వెళ్లాల్సిన యాత్రను మార్చుకుని మంగళగిరి, ఎర్రబాలెం మీదుగా వెస్ట్ బైపాస్ నుంచి ఇబ్రహీంపట్నం ద్వారా జోగి రమేశ్ ఇంటికి చేరుకోనున్నారు జగన్. ఆయన పర్యటన దృష్ట్యా వెస్ట్ బైపాస్, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు.రూట్ మ్యాప్ మార్పునకు కారణాలివే.వైఎస్ జగన్.. తన పర్యటనలో భాగంగా విజయవాడ వారధి మీదుగా



వెళ్లాలని తొలుత నిర్ణయించుకున్నారు. అయితే ఈ విషయంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు అభ్యంతరం వ్యక్తం చేస్తూ (గురువారం) రాత్రి జగన్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ వారధి విజయవాడకు అత్యంత కీలకమైన మార్గమని, జగన్ ఇటువైపుగా వెళ్తే భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశముందని పోలీసులు పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు, అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకూ డదనే ఉద్దేశంతో జగన్ తన రూట్ మార్చుకోవాలని పోలీసులు సూచించారు. పోలీసుల ఆంక్షలు, నోటీసుల నేపథ్యంలో జగన్ తన ప్రయాణ మార్గాన్ని మార్చుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. నల్లపాడులో బలసాని కిరణ్ కుమార్, పోతిన మహేశ్‌పై కేసు నమోదు చేశారు. అలాగే తాడేపల్లిలో దొంతిరెడ్డి వేమారెడ్డి, మంగళగిరిలో నూనె ఉమామహేశ్వర్ రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. నగరంపాలెం ప్రాంతంలో నూరి ఫాతిమా, పానుగంటి చైతన్యపై కేసులు నమోదు కాగా.. గుంటూరు పట్టాభిపురంలో అంబటి మురళిపైనా కేసు నమోదైంది.జగన్ పర్యటన సందర్భంగా నిర్వహించిన ర్యాలీల కారణంగా.. గుంటూరులోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడిందని పోలీసులు తెలిపారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం, పోలీస్ నిబంధనలను అతిక్రమించడం చట్టవిరుద్ధమని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

# ఏపీలో ఆ పథకాలు మళ్లీ ప్రారంభం ఒక్కొక్కరికి రూ.40వేలు, రూ.20వేలు ఇస్తారు ఫ్రీగానే

ఆంధ్రప్రదేశ్‌లో కార్మికులకు శుభవార్త.. ప్రభుత్వం సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకుంది. కార్మిక శాఖపై సమీక్ష చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. కార్మికులకు వరాలు ప్రకటించారు. కార్మికుల్లో పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను పెంచే అంశంపై దిశానిర్దేశం చేశారు. 'జిల్లాల వారీగా, రంగాల వారీగా కార్మికుల డేటా బేస్ కు రూపకల్పన చేయాలి.. గిగ్ వర్కర్లు, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల ఆదాయాలు పెరిగేలా కార్యాచరణ సిద్ధం చేయాలి.ఆధునిక నైపుణ్య శిక్షణ ద్వారా ఏపీలోని కార్మికులు విదేశాలకు వెళ్లి ఆదాయాలు వచ్చేలా చూడాలి' అన్నారు.గతంలో కార్మికులకు అందించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించా లన్నారు చంద్రబాబు.. ఈ మేరకు కొన్ని వరాలు ప్రకటించారు. 'ప్రసూతికి రూ.20వేలు, వివాహానికి రూ.40వేలు, సహజ మరణానికి రూ.60వేలు, అంత్యక్రియలకు రూ.20వేలు ఆర్థికసాయం అందించాలి.. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. కార్మికులకు నిర్మాణ రంగంలో నైపుణ శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. దీని



కోసం ప్రముఖ నిర్మాణరంగ సంస్థల సహకారం తీసుకోవాలి. ఈ నైపుణ్య శిక్షణ తర్వాత అర్హులైన వారికి విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు కల్పించేలా చూడాలి. జిల్లాల వారీగా కార్మికులకు సంబంధించి వారి నైపుణ్యాలపై ఓ డేటా బేస్ రూపొందించాలి. ఈ వివరాలను నైపుణ్యం పోర్టల్‌తో లింక్ చేయాలి. కార్మికులు కూడా వారికి అవసరమైన కోర్సులు పూర్తి చేసేలా ప్లాన్ చేయాలి.. వారి ఆదాయాలు పెరిగేలా చూడాలి. కార్మికులకు ఆయా రంగాలకు సంబంధించి అవసరమైన ఆధునిక పరికరాలను కూడా అందజేయాలి' అని ఆదేశించారు ఏపీ ముఖ్యమంత్రి. 'రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షలమంది కార్మికుల నైపుణ్యాలు పెంచేలా చూడాలి. రాష్ట్రంలో కంపెనీలు, పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయి.. కాబట్టి ఆ కంపెనీలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కార్మికులు శిక్షణ పొందేలా చూడాలి. కార్మికలకు నైపుణ్యం పెరిగితే.. ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.. వారి ఆదాయం కూడా పెరుగుతుంది. అలాగే కార్మికులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించాలి. ఒకవేళ వారిలో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటే గుర్తించాలి. కార్మికశాఖ, యూనివర్సల్ హెల్త్‌పాలసీతో రూ.2.5లక్షల వరకూ ఉచిత వైద్యచికిత్సలు, అలాగే ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు ద్వారా భరించేలా చూడాలి. కార్మికుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి' అని చంద్రబాబు అధికారులకు సూచించారు.

# లిక్కర్ స్కామ్ నిందితుడి ఆస్తుల అటాచ్ ప్రభుత్వం ఆదేశం

**అమరావతి, ఫిబ్రవరి 6:** వైసీపీ పాలనలో జరిగిన మద్యం కుంభకోణంలో నిందితుడు బాలాజీ యాదవ్ ఆస్తుల అటాచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన తండ్రి కుల్లాయప్ప పేరిట ఉన్న ఆస్తులనూ అటాచ్ చేయాలని సర్కార్ ఆదేశించింది. ఏపీఎస్‌బీసీఎల్‌లో 2019-24 మధ్య కాలంలో జరిగిన అక్రమాలకు సంబంధించి ఈ ఆస్తులను అటాచ్ చేయాలని నిర్ణయించింది. తిరుపతి సమీపంలోని రేణిగుంట, మంగళం, సెట్టిపల్లి గ్రామాల పరిధిలో విలువైన భూములను కుల్లాయప్ప పేరిట నిందితులు రిజిస్టర్ చేయించారు. వసుప్రాధ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లో ఉన్న ప్లాట్లనూ కొనుగోలు చేసినట్టు గుర్తించారు.తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వైకుంఠపురంలోని ఓ నివాస భవనాన్ని కుల్లాయప్ప పేరిట రిజిస్టర్ చేయించారు నిందితులు. బాలాజీ యాదవ్‌కు గిఫ్ట్ డీడ్‌ల పేరిట రిజిస్టరైన ఆస్తులకూ.. అక్రమ మద్యం ఆదాయం నుంచే సొమ్ములు చెల్లించినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా.. తిమ్మాయ



గుంట, వెంకటాపురం గ్రామాల్లోని ఓపెన్ ప్లాట్‌ను మద్యం అక్రమ నగదుతో కొనుగోలు చేశారని సమాచారం. అలాగే.. గాంధీపురం పంచాయతీ పరిధిలో గల ఓ ఇంటినీ 2021లో అక్రమార్జనతోనే కొనుగోలు చేసినట్టు అధికారులు గుర్తించారు. సిట్ దర్యాప్తులో భాగంగా ఆస్తి పత్రాలు, సాక్ష్యాల ఆధారంగా మద్యం కుంభకోణం ద్వారా పొందిన అక్రమ లాభాలతోనే ఈ ఆస్తులను కొనుగోలు చేసినట్టు అధికారులు తేల్చారు. అవినీతి నిరోధక చట్టం ప్రకారం.. ఈ ఆస్తులన్నింటినీ అటాచ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో చట్ట ప్రకారం.. తదుపరి చర్యలు చేపట్టి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని డీజీపీని ఆదేశిం చారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్‌లు.. ఈ ఆస్తులపై తదుపరి లావాదేవీలు, రిజిస్ట్రేషన్లు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు

## ఆర్‌సీబీ అద్వితీయం.. ఫైనల్‌లో ఢిల్లీపై ఘనవిజయం



మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ టైటిల్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కైవసం చేసుకుంది. 2024లో విజేతగా నిలిచినా నిరుడు దారుణ ప్రదర్శనతో నాలుగో స్థానంతో సరిపెట్టుకున్న ఆ జట్టు.. ఈసారి మాత్రం పట్టు విడువలేదు. ఆరంభం నుంచే చాంపియన్ ఆటతో ఆకట్టుకున్న ఆర్‌సీబీ.. ఫైనల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాకిచ్చి టోర్నీలో రెండో టైటిల్‌ను దక్కించుకుంది. వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలిచి అందరికంటే ముందే ఫైనల్‌కు చేరిన బెంగళూరు.. అంతిమ పోరులో బంతితో విఫలమైనా బ్యాట్‌తో రెచ్చిపోయింది. ఢిల్లీ నిర్దేశించిన రికార్డు లక్ష్య ఛేదనలో స్మృతి మంధాన కెప్టెన్సీ ఇన్నింగ్స్‌కు తోడు జార్జియా వోల్ మెరుపులతో ఆ జట్టు.. రెండు బంతులుండగానే ఊదేసింది. ఇక వరుసగా నాలుగుసార్లు ఫైనల్ చేరి ఈసారైనా కప్పు కలను నెరవేర్చుకోవాలనుకున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు నాలుగో 'సారీ' నిరాశే ఎదురైంది.వడోదర: ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) నాలుగో సీజన్ టైటిల్‌ను మాజీ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కైవసం చేసుకుంది. గురువారం వడోదరలో జరిగిన ఫైనల్‌లో ఆ జట్టు.. ఢిల్లీ క్యాపిటల్స్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి ఈ టోర్నీలో రెండో టైటిల్‌ను ఎగురేసుకుపోయింది. వరుసగా నాలుగుసార్లు ఫైనల్ చేరిన ఢిల్లీకి ఈసారీ భంగపాటు తప్పలేదు. క్యాపిటల్స్ నిర్దేశించిన 204 పరుగుల ఛేదనను బెంగళూరు.. 19.4 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. కెప్టెన్ స్మృతి మంధాన (41 బంతుల్లో 87, 12 ఫోర్లు, 3 సిక్స్‌లు), జార్జియా వోల్ (54 బంతుల్లో 79, 14 ఫోర్లు) రెండో వికెట్‌కు రికార్డు భాగస్వామ్యంతో క్యాపిటల్స్‌కు మరోసారి నిరాశ తప్పలేదు. తొలుత బ్యాటింగ్ చేసిన క్యాపిటల్స్.. బ్యాటర్లంతా సమిష్టిగా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లే కోల్పోయి 203 పరుగుల భారీ స్కోరుచేసింది. జెమీమా రోడ్రిగ్స్ (37 బంతుల్లో 57, 8 ఫోర్లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడగా లారా వోల్వార్ట్ (25 బంతుల్లో 44, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), చినెల్లె హెన్రీ (15 బంతుల్లో 35లి, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు.మంధాన, వోల్ మెరుపులభారీ లక్ష్యఛేదనలో రెండో ఓవర్‌లో 9 పరుగుల వద్దే ప్రమాదకర గ్రేస్ హారీస్ (9) వికెట్‌ను కోల్పోయినా బెంగళూరు వెనక్కి తగ్గలేదు. వోల్‌తో కలిసి మంధాన ధనాధన్ ఆటతో రెచ్చిపోయింది. ఇద్దరూ ఓవర్‌కు రెండు బౌండరీలకు తగ్గకుండా దంచడంతో పవర్ ప్లే ముగిసేసరికి బెంగళూరు 59/1 స్కోరు చేసింది. క్రీజులో కుదురుకున్నాక ఈ ద్వయం ఆ తర్వాత మరింత జోరు పెంచింది. నందని, శ్రీ చరణి వరుస ఓవర్లలో స్మృతి సిక్స్‌లు కొట్టింది. ఇదే క్రమంలో 37 బంతుల్లో వోల్, 23 బంతుల్లో మంధాన అర్ధ శతకాలు పూర్తయ్యాయి. ఇన్నింగ్స్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తెచ్చుకున్నాక ఈ జోడీ ఓవర్‌కు పది పరుగులకు తగ్గకుండా బాదడంతో బెంగళూరు లక్ష్యానికి చేరువైంది. గెలుపు దిశగా సాగుతున్న ఈ జోడీని ఎట్టకేలకు మిన్ను మణి 17వ ఓవర్లో వోల్‌ను ఔట్

# కుప్పకూలుతున్న బిట్‌కాయిన్ ధర! తలలు పట్టుకుంటున్న క్రిప్టో ఇన్వెస్టర్లు.



బిట్‌కాయిన్ ధర గురువారం 69,000 డాలర్లకి పడిపోయింది. ఈ క్షీణత మరింత తీవ్రమవుతుందని, బిట్‌కాయిన్ 38,000 డాలర్లకి కూడా పడిపోవచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. బిట్‌కాయిన్ చుట్టూ ఉన్న సెంటిమెంట్ మరింత ప్రతికూలంగా మారుతోంది. ప్రస్తుత అమ్మకాలు ఎక్కడ ముగుస్తాయో నిపుణులు గుర్తించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంతలో ప్రఖ్యాత అమెరికన్ ఆర్థిక సేవల సంస్థ స్టిఫెల్, బిట్‌కాయిన్ మరింత క్షీణించే అవకాశం ఉందని హెచ్చరించింది.బారీ బి బన్నిస్టర్ నేతృత్వంలోని బృందం క్లయింట్‌లకు ఇచ్చిన నోట్‌లో బిట్‌కాయిన్ ఇప్పటికే గరిష్ట స్థాయి నుండి 41 శాతం తగ్గింది. చారిత్రక ధోరణుల ఆధారంగా తదుపరి కనిష్ట స్థాయి దాదాపు 38,000 డాలర్లు కావచ్చునని చెప్పారు. విశ్లేషకులు గతంలో జరిగిన బిట్‌కాయిన్ క్రాష్‌లను కూడా ఉదహరించారు. బిట్‌కాయిన్ 2011లో 93 శాతం, 2015లో 84 శాతం, 2018లో 83 శాతం, 2022లో దాదాపు 76 శాతం పడిపోయింది. ఈ గణాంకాలను కలిపితే ప్రస్తుత క్షీణత తదుపరి దశ దాదాపు 38,000 డాలర్లుగా కనిపిస్తోందని అంటున్నారు.అక్టోబర్‌లో 126,000 డాలర్లకు చేరుకున్న తర్వాత, బిట్‌కాయిన్ ఇప్పుడు బాగా పడిపోయింది. గురువారం ఇది 69,333 డాలర్లకు పడిపోయింది, ఇది నవంబర్ 2024 తర్వాత దాని కనిష్ట స్థాయి. బిట్‌కాయిన్ మారుతున్న ప్రవర్తనను వివరించడానికి స్టిఫెల్ బృందం "ది క్యూరియస్ కేస్ ఆఫ్ బెంజమిన్ బటన్" చిత్రాన్ని ఉదహరించింది. గతంలో డాలర్ బలహీనపడినప్పుడు బిట్‌కాయిన్ బలపడేది, కానీ ఇప్పుడు ఈ పద్ధతి మారిపోయింది.బిట్‌కాయిన్ ఇప్పుడు నాస్‌డాక్ 100, గ్రోత్ స్టాక్‌లతో మరింత దగ్గరి సంబంధం కలిగి ఉంది. ఫెడ్ దుష్ట వైఖరిని చూపినప్పుడు బిట్‌కాయిన్ పెరుగుతుంది, అది బిగించే వైఖరిని సూచించినప్పుడు పడిపోతుంది. టెక్ కంపెనీలకు రుణ వ్యయాలు పెరగడం, స్టాక్ మార్కెట్‌లో ఒత్తిడి బిట్‌కాయిన్ ధరలను మరింత తగ్గించవచ్చని విశ్లేషకులు అంటున్నారు.

# పాకిస్థాన్ మైండ్ గేమ్ ఫైనల్‌లో ఇండియా తగిలితే ఏం చేస్తారు



టీ20 వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి ముందే భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య నెలకొన్న బాయ్ కాట్ వివాదం ఇప్పుడు పతాక స్థాయికి చేరింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగాల్సిన లీగ్ మ్యాచ్‌ను ఆడబోమని పాకిస్థాన్ తెగేసి చెప్పడంతో ఐసీసీ డైలమాలో పడింది. అయితే, అసలు ట్విస్ట్ ఇక్కడ లేదు.. ఒకవేళ సెమీ ఫైనల్ లేదా ఫైనల్‌లో ఈ రెండు జట్లు తలపడాల్సి వస్తే పరిస్థితి ఏంటి? ఈ ప్రశ్నపై పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా ఎట్టకేలకు స్పందించారు. గురువారం జరిగిన కెప్టెన్ల మీడియా సమావేశంలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాకు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. "లీగ్ మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నారు సరే, మరి ఒకవేళ సెమీ ఫైనల్ లేదా ఫైనల్‌లో భారత్‌తో తలపడాల్సి వస్తే పాక్ వైఖరి ఏంటి?" అని విలేకరులు ప్రశ్నించారు. దీనికి ఆఘా స్పందిస్తూ.. "భారత్‌తో ఆడటం అనేది మా ఆటగాళ్ల చేతుల్లో లేదు. ఇది పూర్తిగా మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. ఒకవేళ నాకౌట్ దశలో (సెమీస్/ఫైనల్) భారత్ ఎదురైతే, అప్పుడు కూడా మేము మా ప్రభుత్వం నుంచి సలహా తీసుకుంటాం. వారు ఆడమంటే ఆడతాం, లేదంటే లేదు" అని స్పష్టం చేశారు. అంటే నాకౌట్ మ్యాచుల విషయంలో కూడా పాక్ వెనక్కి తగ్గే అవకాశం ఉందని ఆయన మాటల ద్వారా అర్థమవుతోంది.అసలు ఈ గొడవంతా బంగ్లాదేశ్ జట్టుతో మొదలైంది. భద్రతా కారణాల దృష్ట్యా బంగ్లాదేశ్‌ను వరల్డ్ కప్ నుంచి తప్పించి, వారి స్థానంలో స్కాట్లాండ్‌ను ఐసీసీ చేర్చింది. బంగ్లాదేశ్‌కు మద్దతుగా నిలిచిన ఏకైక దేశం పాకిస్థాన్. అందుకే భారత్‌తో ఫిబ్రవరి 15న జరగాల్సిన మ్యాచును బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఐసీసీ మాత్రం ఈ మొండి వైఖరిపై గుర్రుగా ఉంది. కేవలం ఒకే దేశంతో ఆడనని చెప్పడం ఐసీసీ నిబంధనలకు విరుద్ధమని, దీనివల్ల పాక్ భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.పాకిస్థాన్ బహిష్కరణ నిర్ణయంపై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చాలా కూల్‌గా సమాధానమిచ్చారు. "మమ్మల్ని అడిగితే మేం ఆడటానికి ఎప్పుడూ సిద్ధమే. భారత్ ఎప్పుడూ నో చెప్పలేదు, నిరాకరించింది పాకిస్థానే. మా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 12న మ్యాచ్ ముగిశాక, మేం నేరుగా కొలంబోకు ప్రయాణమవుతాం. ఐసీసీ నిర్ణయించిన వేదికపై మేం ఉండబోతున్నాం" అని సూర్య స్పష్టం చేశారు. దీనిని బట్టి భారత్ మ్యాచుకు పూర్తి సిద్ధంగా ఉందని, పాక్ రాకపోతే ఆ పాయింట్లు భారత్ ఖాతాలోకి వెళ్తాయని తేలిపోయింది.భారత్-పాక్ మ్యాచ్ అంటే ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది అభిమానులు ఎదురుచూస్తారు. ఈ మ్యాచ్ జరగకపోతే కేవలం అభిమానులకే కాదు, ఐసీసీకి కూడా వందల కోట్ల ఆదాయం గండి పడుతుంది. పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా మాటలు చూస్తుంటే, వారు కేవలం రాజకీయ కారణాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. మరి ఫిబ్రవరి 15 నాటికి పాక్ తన పట్టు విడుస్తుందా లేక పాయింట్లు, కోట్లాది రూపాయల ఆదాయాన్ని వదులుకుంటుందా అనేది చూడాలి.

# మీ హోమ్ లోన్, కార్ లోన్ తగ్గనుందా నిర్ణయం తర్వాత ఏం జరగొచ్చు.




ఇల్లు లేదా కారు రుణం ఉన్న ప్రతి సామాన్యుడు ఫిబ్రవరి 6 ముఖ్యమైన తేదీగా మారనుంది. శు క్రవారం గవర్నర్ సంజయ్ మల్హోత్రా నిర్ణయాలను ప్రకటిస్తారు. ఇది 2026 మొదటి ద్రవ్య విధాన సమీక్ష. సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేటు తగ్గింపుతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభిస్తుందా లేదా ప్రజలు మరికొంత కాలం వేచి ఉండాల్సి వస్తుందా? ఈ సారి మార్కెట్ నిపుణుల అంచనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..గత సంవత్సరం 2025లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణగ్రహీతలకు గణనీయమైన ఉపశమనం కల్పించింది. ఫిబ్రవరి 2025 నుండి ప్రారంభమైన వరుస వడ్డీ రేటు కోతలు, రెపో రేటును సంవత్సరంలో మొత్తం 125 బేసిస్ పాయింట్లు (1.25 శాతం) తగ్గించాయి. డిసెంబర్ 2025 పాలసీలో చివరి రేటు కోత 0.25 శాతం. ఈ దూకుడు రేటు కోత తర్వాత, చాలా మంది ఆర్థిక నిపుణులు =ఈసారి వేచి ఉండి చూసే విధానాన్ని అవలంబించవచ్చని భావిస్తున్నారు.మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ సమావేశంలో రెపో రేటు మార్పుకు అవకాశం చాలా తక్కువగా ఉంది. గత సంవత్సరం రేటు కోతలు క్షేత్రస్థాయిలో, ఆర్థిక వ్యవస్థపై చూపిన ప్రభావాన్ని కేంద్ర బ్యాంకు అంచనా వేయాలనుకుంటోంది. అందువల్ల ఫిబ్రవరి 6న వడ్డీ రేట్లు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. కోటక్ మహీంద్రా లో (రుణం) దీపక్ అగర్వాల్, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు విధాన స్థిరత్వానికి అనుకూలంగా ఉన్నాయని విశ్వసిస్తున్నారు. ద్రవ్యోల్బణం లక్ష్యంలో ఉందని, దేశ వృద్ధి రేటు సంతృప్తికరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవస్థలో తగినంత మిగులు ద్రవ్యత ఉంది, ప్రభుత్వం ఆర్థిక ఏకీకరణపై తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటే, రెపో రేటును 5.25 శాతం వద్ద మార్చకుండా ఉంచాలని నిర్ణయించుకోవచ్చని దీపక్ అగర్వాల్ అంచనా వేశారు.

# సావరిన్ గోల్డ్ బాండ్ ఇన్వెస్టర్లకు గుడ్‌న్యూస్..! మార్కెట్‌ను చూసి భయపడొద్దు




2029, 2031 మధ్య వీజశలో ట్రేడవుతున్న సావరిన్ గోల్డ్ బాండ్ (ఎా+దీ) సిరీస్ ఇటీవల గణనీయమైన ఒత్తిడిని చూసింది. వివిధ సిరీస్‌లు 1 శాతం నుండి 5.30 శాతం వరకు తగ్గుదల చూశాయి. ఈ తగ్గుదల స్వల్పకాలిక పెట్టుబడిదారులలో కొంత ఆందోళనను కలిగించింది. అయితే పరిస్థితిని దీర్ఘకాలిక దృక్పథం నుండి భిన్నంగా చూడాలి. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అంతర్జాతీయ స్థాయిలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు, వడ్డీ రేట్లకు సంబంధించి అనిశ్చితి, ద్వితీయ మార్కెట్లో పరిమిత ద్రవ్యత ఈ తగ్గుదలకు ప్రధాన కారణం. ఎా+దీ బాండ్ల ప్రధాన ప్రయోజనం ఏమిటంటే పరిపక్వత సమయంలో బంగారం ధర, ప్రతి సంవత్సరం పొందే స్థిర వడ్డీకి లింక్ అయిన రాబడి, కానీ ద్వితీయ మార్కెట్‌లో ధరలలో అస్థిరత ఉంటుంది.ముఖ్యంగా 2029, 2031 మధ్య మెచ్యూరిటీ అవుతున్న సిరీస్‌లో, పరిపక్వతకు ఇంకా సమయం మిగిలి ఉన్నందున, స్వల్పకాలిక అమ్మకాలు ధరలపై ప్రభావం చూపుతున్నాయి. కొంతమంది పెట్టుబడిదారులు లాభాలను బుక్ చేసుకోవడానికి లేదా ఇతర పెట్టుబడి ఎంపికలకు మారడానికి అమ్ముతున్నారు, దీని కారణంగా పగటిపూట ధరలు తగ్గుతున్నాయి. ఈ పరిస్థితిలో ఈ తగ్గుదల దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు కూడా ఒక అవకాశంగా ఉంటుంది. ఒక పెట్టుబడిదారుడు బంగారంలో ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తే, డిస్కౌంట్‌తో లభించే ఎా+దీ సిరీస్ భవిష్యత్తులో మంచి రాబడిని ఇస్తుంది.ప్రభుత్వం మెచ్యూరిటీ సమయంలో బంగారం మార్కెట్ ధరకు చెల్లిస్తుంది కాబట్టి, ప్రాథమిక ప్రయోజనం మారదు. అందువల్ల ప్రస్తుత అస్థిరత గురించి భయపడాల్సిన అవసరం లేదు, కానీ మీ ఆర్థిక అవసరాలు, పెట్టుబడి క్షితిజం, రిస్క్ టాలరెన్స్‌ను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవడం ముఖ్యం. ఎా+దీ అనేది దీర్ఘకాలిక, సురక్షితమైన, పన్ను-ప్రయోజనకరమైన పెట్టుబడి ఎంపిక, స్వల్పకాలిక కదలికలను తెలివిగా గమనించడం తెలివైన విధానం.

# వార్మప్ మ్యాచులో అభిషేక్ శర్మ మధ్యలోనే ఎందుకు వెనుదిరిగాడు?



టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలవ్వకముందే టీమిండియా తన పదును చూపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ రాత్రి సౌతాఫ్రికాతో జరిగిన ఏకైక వార్మప్ మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 వేటను టీమిండియా ఘనంగా ప్రారంభించింది. సౌతాఫ్రికాతో జరిగిన ఏకైక వార్మప్ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా జట్టును 210 పరుగులకే కట్టడి చేసి విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో ఫలితం కంటే కూడా భారత ఓపెనర్ల ప్రదర్శన, వారు తీసుకున్న నిర్ణయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి.భారత ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఇషాన్ కిషన్ సిక్సర్ల వర్షం కురిపించాడు. కేవలం 20 బంతుల్లోనే 2 ఫోర్లు, 7 భారీ సిక్సర్ల సాయంతో 53 పరుగులు చేసి హాఫ్ సెంచరీ మార్కును అందుకున్నాడు. అయితే తను మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ, జట్టులోని ఇతర ఆటగాళ్లకు కూడా ప్రాక్టీస్ లభించాలనే ఉద్దేశంతో 5.4 ఓవర్ల వద్దే రిటైర్డ్ అవుట్?గా వెనుదిరిగాడు. సాధారణంగా వార్మప్ మ్యాచ్‌లలో బ్యాటర్లు తమ ప్రాక్టీస్ పూర్తయినట్లు భావిస్తే ఇతరులకు అవకాశం ఇచ్చేందుకు ఇలా చేస్తారు. ఇషాన్ ఇన్నింగ్స్ చూస్తుంటే వరల్డ్ కప్‌లో అతను సృష్టించబోయే విధ్వంసం ఎలా ఉండబోతుందో క్లియర్‌గా అర్థమవుతోంది.అభిషేక్ శర్మకు ఏమైంది? 18 బంతుల్లో 24 పరుగులేనా?మరోవైపు, పవర్ హిట్టర్ అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో కాస్త తడబడ్డాడు. సాధారణంగా తొలి బంతి నుంచే విరుచుకుపడే అభిషేక్, ఈ మ్యాచ్‌లో బంతిని సరిగ్గా టైమ్ చేయలేకపోయాడు. ఒకవైపు ఇషాన్ కిషన్ బౌలర్లను చీల్చిచెండాడుతుంటే, అభిషేక్ మాత్రం పరుగులు తీయడానికి ఇబ్బంది పడ్డాడు. కేవలం 18 బంతుల్లో 24 పరుగులు (3 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే చేసిన తర్వాత, తను అనవసరంగా బంతులను వృధా చేస్తున్నానని భావించిన అభిషేక్ శర్మ, పెవిలియన్ వైపు అడుగులు వేశాడు. తన వల్ల మిగతా బ్యాటర్లకు సమయం తక్కువ కాకూడదనే ఉద్దేశంతో అతను ఈ నిర్ణయం తీసుకున్నాడు.రిటైర్డ్ అవుట్ వెనుక అసలు మాస్టర్ ప్లాన్వార్మప్ మ్యాచ్‌లలో ఒక ఆటగాడు రిటైర్డ్ అవుట్ లేదా రిటైర్డ్ హర్ట్ అవ్వడం వెనుక టీమ్ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఉంటుంది. భారత్ ఈ మ్యాచ్‌లో గెలుపు కంటే కూడా టాప్-6 బ్యాటర్లు అందరూ క్రీజులోకి వెళ్లి పిచ్‌ను అర్థం చేసుకోవాలని భావించింది. అందుకే ఇషాన్, అభిషేక్ త్వరగా వెనుదిరగడంతో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా వంటి వారికి కూడా తగినంత సమయం లభించింది. సౌతాఫ్రికా బౌలర్లను భారత బ్యాటర్లు ఉతికి ఆరేసిన తీరు చూస్తుంటే, ఈసారి వరల్డ్ కప్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుందని స్పష్టమవుతోంది.

# ఆఫీస్ లేదు బాస్ అనే బాధ అస్సలు ఉండదు తిరుగులేని బిజినెస్ ఇది



పేపర్ ప్లేట్ తయారీ వ్యాపారం లెక్కలు చూస్తే.. రూ. 1,50,000 మెషిన్ ధరతో రోజుకు 5,000 ప్లేట్లు ఉత్పత్తి చేయవచ్చు. రోజువారీ ఆదాయం రూ. 10,000 అంచనా వేస్తే నెలవారీ లాభం రూ. 1 లక్ష వరకు ఉండవచ్చు. అయితే, ఇవి కేవలం అంచనాలు మాత్రమే. వాస్తవ ఆదాయం కృషి, మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. వివరాల్లోకి వెళ్తే.. పేపర్ ప్లేట్ తయారీ వ్యాపారం తక్కువ పెట్టుబడితో ప్రారంభించే లాభదాయకమైన అవకాశంగా నిలుస్తోంది. ఈ వ్యాపారంలో పెట్టుబడి, రాబడి ఎలా ఉండనున్నాయంటే.ఒక పేపర్ ప్లేట్ తయారీ మెషిన్ ధర రూ. 1,50,000. ఈ మెషిన్ ద్వారా రోజుకు సుమారు 5,000 ప్లేట్లు తయారు చేయవచ్చు. ఒక్కో ప్లేట్ ధర రూ. 2గా అంచనా వేస్తే, రోజువారీ ఆదాయం రూ. 10,000 వరకు ఉంటుంది. దీని ఆధారంగా, నెలవారీ మొత్తం ఆదాయం రూ. 3 లక్షలుగా ఉండొచ్చు. నెలవారీ ఖర్చులు రూ. 2 లక్షలుగా ఉండగా, నెలకు రూ. 1 లక్ష నికర లాభం సంపాదించే అవకాశం ఉంది. ఇవి కేవలం అంచనా లెక్కలు మాత్రమే.. వాస్తవ ఆదాయం వ్యక్తిగత కృషి, మార్కెట్ పరిస్థితులు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఈ వ్యాపారాన్ని ప్రారంభించే ముందు లోకల్ గా ఉన్న పరిస్థితులు కచ్చితంగా పరిగణనలోకి తీసుకోండి.



## ఆషికా అందాల జాతర స్టన్నింగ్ లుక్‌లో బ్యూటిఫుల్ ఫొటోస్

అందాల చిన్నది ఆషికా రంగనాథ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్‌లో వరసగా సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న ఈ బ్యూటీ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ స్టన్నింగ్ లుక్‌లో దర్శనం ఇచ్చింది.టాలీవుడ్ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా మంత్ర మగ్ధులు అవ్వాల్సిందే. అంతలా ఈ అమ్మడు తన గ్లామర్‌తో ముచేస్తుంది. ఇక ఓ వైపు సినిమాలు చేస్తూనే, మరో వైపు నెట్టింట తన గ్లామర్ ఫొటోస్‌తో అరాచకం సృష్టిస్తుంది.టాలీవుడ్ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా మంత్ర మగ్ధులు అవ్వాల్సిందే. అంతలా ఈ అమ్మడు తన గ్లామర్‌తో ముచేస్తుంది. ఇక ఓ వైపు సినిమాలు చేస్తూనే, మరో వైపు నెట్టింట తన గ్లామర్ ఫొటోస్‌తో అరాచకం సృష్టిస్తుంది.అందాల ముద్దుగుమ్మ ఆషికా నందమూరి కళ్యాణ్ రామ్ నటించి, అమిగోస్ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ ఫలితం ఎలా ఉన్నా ఈ అమ్మడుకు మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చింది. అంతలా మొదటి సినిమాతోనే అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ.అందాల ముద్దుగుమ్మ ఆషికా నందమూరి కళ్యాణ్ రామ్ నటించి, అమిగోస్ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ ఫలితం ఎలా ఉన్నా ఈ అమ్మడుకు మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చింది. అంతలా మొదటి సినిమాతోనే అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ.ఇక ఈ మూవీ తర్వాత ఏకంగా నాగార్జున సరసన ఛాన్స్ కొట్టేసింది. నాగార్జున సరసన నాసామిరంగ మూవీలో నటించింది. కానీ ఈ మూవీ హిట్ అందుకోలేకపోయింది. కానీ ఈ బ్యూటీ నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయని చెప్పాలి.ఇక ఈ మూవీ తర్వాత ఏకంగా నాగార్జున సరసన ఛాన్స్ కొట్టేసింది. నాగార్జున సరసన నాసామిరంగ మూవీలో నటించింది. కానీ ఈ మూవీ హిట్ అందుకోలేకపోయింది. కానీ ఈ బ్యూటీ నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయని చెప్పాలి.ఇక దీని తర్వాత చాలా సినిమాల్లో ఛాన్సులు కొట్టేసింది. ముఖ్యంగా రీసెంట్‌గా సంక్రాంతి పండుగ వేళ భర్త మహాశయులకు అనే సినిమాతో థియేటర్లో సందడి చేసింది. ఈ మూవీ పర్వాలేదనిపించింది. వరసగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఈ బ్యూటీకి సరైన హిట్ మాత్రం పడలేదు.ఇక దీని తర్వాత చాలా సినిమాల్లో ఛాన్సులు కొట్టేసింది. ముఖ్యంగా రీసెంట్‌గా సంక్రాంతి పండుగ వేళ భర్త మహాశయులకు అనే సినిమాతో థియేటర్లో సందడి చేసింది. ఈ మూవీ పర్వాలేదనిపించింది. వరసగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఈ బ్యూటీకి సరైన హిట్ మాత్రం పడలేదు.ఇక ఇవే కాకుండా ఈ అమ్మడు విశ్వంభర మూవీలో కూడా నటిస్తుంది. వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నప్పటికీ, ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టిస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ స్టన్నింగ్‌లుక్ లో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఇవే కాకుండా ఈ అమ్మడు విశ్వంభర మూవీలో కూడా నటిస్తుంది. వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నప్పటికీ, ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫొటోస్ షేర్ చేస్తూ కుర్రకారుకు చెమటలు పట్టిస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ స్టన్నింగ్‌లుక్ లో ఉన్న బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



## బాస్ రప్ఫాడించేశారుగా 'మన శంకరవరప్రసాద్ గారు' మూవీకి 25 రోజుల్లో ఎన్ని కోట్లు వచ్చాయో తెలుసా?

మెగాస్టార్ చిరంజీవి నటించిన లేటెస్ట్ సినిమా 'మన శంకర వర ప్రసాద్ గారు'. అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే యునానిమస్ పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇంకా హౌస్ ఫుల్ కలెక్షన్లతో రన్ అవుతోన్న ఈ మెగా మూవీ సక్సెస్ ఫుల్ గా 25 రోజులు పూర్తి చేసుకుంది. ఈనేపథ్యంలో మన శంకరవరప్రసాద్ గారు 25 రోజుల కలెక్షన్లను అధికారికంగా ప్రకటించారు నిర్మాతలు. ఈ మేరకు ఒక పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. మొదటివారంలోనే మన శంకర వరప్రసాద్ గారు రూ.292 కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత కూడా జోరు కొనసాగించిన ఈ మెగా మూవీ కలెక్షన్లలో ఒక్కొక్క రికార్డును బద్దలు కొడుతూ వచ్చింది. ఇప్పుడు 25 రోజుల్లో రూ. 375 కోట్లు రాబట్టిన మన శంకరవరప్రసాద్ గారు ఆల్‌టైమ్ రీజనల్ ఇండస్ట్రీ రికార్డ్ క్రియేట్ చేసింది. ఇప్పటి వరకు రూ. 300 కోట్ల కలెక్షన్స్‌తో సంక్రాంతికి వస్తున్నాం చిత్రం మొదటి స్థానంలో ఉంది. ఇప్పుడీ రికార్డును మన శంకరవరప్రసాద్ గారు అధిగమించింది.ఇక ఓవర్సీస్‌లో కూడా మన శంకరవరప్రసాద్ గారు మూవీ సుమారు రూ. 5 మిలియన్ల డాలర్లు రాబట్టింది. తద్వారా చిరంజీవి కెరీర్ లోనే 5 మిలియన్ల డాలర్లు సాధించిన సినిమాగా 'మన శంకర వరప్రసాద్ గారు' రికార్డు నెలకొల్పింది. ఇక బుక్‌మైషోలో ఈ మూవీ టికెట్లు రికార్డు స్థాయిలో అమ్ముడుపోయాయి. కాగా ఇప్పటికీ చాలా చోట్ల మన శంకరవరప్రసాద్ గారు సినిమా హౌస్ ఫుల్ కలెక్షన్లతో ఆడుతోంది. మరోవైపు ఈ మెగా మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ను కూడా అధికారికంగా అనౌన్స్ చేశారు. ఫిబ్రవరి 11 నుంచి మన శంకరవరప్రసాద్ గారు మూవీ జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. మరి థియేటర్లలో రప్ఫాడించిన మన శంకరవరప్రసాద్ గారు ఓటీటీలో ఎన్ని రికార్డులు అందుకుంటుందో చూడాలి.

## పింక్ డ్రెస్‌లో అందంగా.. దివి బ్యూటిఫుల్



బిగ్ బాస్‌తో మంచి ఫేమ్ సంపాదించుకున్న నటి దివి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు వరసగా సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. ఇక ఈ మధ్య కాలంలో ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది.టాలీవుడ్ నటి, బిగ్ బాస్ ఫేమ్ దివి వాద్య గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన అంద చందాలతో నెట్టింట తెగ హల్ చల్ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు పింక్ కలర్ ట్రెడిషనల్ డ్రెస్‌లో కనిపించి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.టాలీవుడ్ నటి, బిగ్ బాస్ ఫేమ్ దివి వాద్య గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తన అంద చందాలతో నెట్టింట తెగ హల్ చల్ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు పింక్ కలర్ ట్రెడిషనల్ డ్రెస్‌లో కనిపించి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఈ బ్యూటీ మహేష్ బాబు మహర్షి సినిమాలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. అంతే కాకుండా చాలా సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో మెరిసింది. తర్వాత తెలుగు బిగ్ బాస్ సీజన్ 4లోకి అడుగు పెట్టింది.ఈ బ్యూటీ మహేష్ బాబు మహర్షి సినిమాలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. అంతే కాకుండా చాలా సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో మెరిసింది. తర్వాత తెలుగు బిగ్ బాస్ సీజన్ 4లోకి అడుగు పెట్టింది.ముఖ్యంగా ఈ అమ్మడు బిగ్ బాస్ రియాల్టీ షో ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యిందనే చెప్పాలి. షోలో ఈ అమ్మడు తన ఆటతీరు, అందంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. హౌస్‌లో ఉన్నది కొన్ని రోజులే అయినా విపరీతమైన పాపులారిటీ సంపాదించుకుంది.ముఖ్యంగా ఈ అమ్మడు బిగ్ బాస్ రియాల్టీ షో ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యిందనే చెప్పాలి. షోలో ఈ అమ్మడు తన ఆటతీరు, అందంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. హౌస్‌లో ఉన్నది కొన్ని రోజులే అయినా విపరీతమైన పాపులారిటీ సంపాదించుకుంది.ఇక హౌస్ నుంచి బయటకు వచ్చాక, ఈ అమ్ముడుకు చాలా అవకాశాలే వచ్చినట్లు సమాచారం. ముఖ్యంగా అల్లు అర్జున్ పుష్ప 2 మూవీలో నటించింద్య ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచేస్తుంది. తాజాగా ఈ అమ్మడు పింక్ కలర్ డ్రెస్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇవే కాకుండా, పలు వెబ్ సిరీస్‌లలో కూడా ఈ అమ్మడు నటించి మెప్పించింది.

## ఓటీటీలోకి వచ్చేసిన ప్రభాస్ 'ది రాజాసాబ్' ఫ్యాన్స్‌కు ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చారుగా



పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ది రాజాసాబ్. మారుతి తెరకెక్కించిన ఈ ఫాంటసీ హారర్ కామెడీ థ్రిల్లర్ సంక్రాంతి కానుకగా జనవరి 09న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య రిలీజైన ది రాజా సాబ్ మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. సలార్, కల్కి రేంజ్ లో ఈ సినిమా లేదన్న కామెంట్స్ వినిపించాయి. అయితే ప్రభాస్ అభిమానులకు మాత్రం ఈ మూవీ బాగా నచ్చింది. ముఖ్యంగా చాలా రోజుల తర్వాత వింటేజ్ ప్రభాస్ ను చూశామని ఫ్యాన్స్ సంబరపడ్డారు. ప్రభాస్ డ్యాన్సులు, యాక్షన్ సీక్వెన్సులతో కామెడీ కూడా అదరగొట్టాడని సినిమా చూసిన అభిమానులు చెప్పారు. చివరకు ప్రభాస్ క్రేజ్ కారణంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్లు వచ్చాయి. మొదటి రోజే రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించిన ది రాజాసాబ్.. ఓవరాల్ గా రూ. 250 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. థియేటర్లలో ఓ మోస్తరుగా ఆడిన ది రాజాసాబ్ ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్ స్టార్ సొంతం చేసుకుంది. ఫిబ్రవరి 06 నుంచి ప్రభాస్ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నట్లు ఇది వరకే అధికారికంగా ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే శుక్రవారం అర్ధరాత్రి నుంచే ది రాజాసాబ్ సినిమా స్ట్రీమింగ్ కు వచ్చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్ సుమారు రూ.400 కోట్ల బడ్జెట్ తో ది రాజాసాబ్ సినిమాను నిర్మించినట్లు సమాచారం. ఈ ఫాంటసీ హారర్ థ్రిల్లర్ కామెడీ సినిమాలో ఏకంగా ముగ్గురు హీరోయిన్లు నటించారు. నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధి కుమార్ ప్రభాస్ తో రొమాన్స్ చేశారు. అలాగే ఈ ఫాంటసీ హారర్ థ్రిల్లర్ కామెడీ సినిమాలో ఏకంగా సంజయ్ దత్, బొవ ఎన్ ఇరానీ, సముద్ర ఖని, జరీనా వాహబ్, వెన్నెల కిశోర్, బ్రహ్మానందం, వీటీవీ గణేశ్, ప్రభాస్ శీను, సప్తగిరి తదితరులు వివిధ పాత్రలు పోషిం చారు. ఈ సినిమాకు తమన్ స్వరాలు అందించారు. మరి థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయ్యారా? లేదా మళ్లీ ఇంకోసారి చూడాలనుకుం టున్నారా? అయితే జియోహాట్ స్టార్ లో చూసి ఎంజాయ్ చేయండ

## కళ్లతోనే కట్టిపడేస్తున్న క్రేజీ బ్యూటీ డింపుల్ హయాతి



గల్ఫ్ అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది అందాల భామ డింపుల్ హయాతి. 2017 విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు.. ఆతర్వాత ఈ ముద్దుగుమ్మ 2019లో యురేక సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. గల్ఫ్ అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది అందాల భామ డింపుల్ హయాతి. 2017 విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు.. ఆతర్వాత ఈ ముద్దుగుమ్మ 2019లో యురేక సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. గల్ఫ్ అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది అందాల భామ డింపుల్ హయాతి. 2017 విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు.. ఆతర్వాత ఈ ముద్దుగుమ్మ 2019లో యురేక సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇక వరుణ్ తేజ్ నటించిన గద్దలకొండ గణేష్ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. 'జర్ర జర్ర ' పాటలో తన డాన్స్ తో పాటు అందాలతోనూ కవ్వించింది ఈ ముద్దుగుమ్మ. దాంతో ఈ బ్యూటీ క్రేజ్ పెరిగిపోయింది. ఈ బ్యూటీకోసం తెగ వెతికేశారు కుర్రాళ్లు. ఇక వరుణ్ తేజ్ నటించిన గద్దలకొండ గణేష్ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. 'జర్ర జర్ర ' పాటలో తన డాన్స్ తో పాటు అందాలతోనూ కవ్వించింది ఈ ముద్దుగుమ్మ. దాంతో ఈ బ్యూటీ క్రేజ్ పెరిగిపోయింది. ఈ బ్యూటీకోసం తెగ వెతికేశారు కుర్రాళ్లు. ఆ తర్వాత హీరోయిన్ గా రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో నటించింది. ఈ సినిమాలో తన అందాలతో అదరగొట్టింది. ఈ సినిమాలో బికినిలో కనిపించి షాక్ ఇచ్చింది. వరుస సినిమాలు చేసినప్పటికీ సక్సెస్ మాత్రం సాధించలేదు. ఆ తర్వాత హీరోయిన్ గా రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో నటించింది. ఈ సినిమాలో తన అందాలతో అదరగొట్టింది. ఈ సినిమాలో బికినిలో కనిపించి షాక్ ఇచ్చింది. వరుస సినిమాలు చేసినప్పటికీ సక్సెస్ మాత్రం సాధించలేదు. ఆతర్వాత వచ్చిన రామబాణం, రీసెంట్ గా భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాలు కూడా డింపుల్ కు సక్సెస్ ఇవ్వలేదు. చాలాకాలంగా ఈ అమ్మడు సక్సెస్ కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. ఆతర్వాత వచ్చిన రామబాణం, రీసెంట్ గా భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాలు కూడా డింపుల్ కు సక్సెస్ ఇవ్వలేదు. చాలాకాలంగా ఈ అమ్మడు సక్సెస్ కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కవ్విస్తుంది. గ్లామర్ ఫోటోలతో నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ పిక్స్ కు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేసింది. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ కవ్విస్తుంది. గ్లామర్ ఫోటోలతో ను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈ పిక్స్ కు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేసింది.

## ఓటీటీలో దుమ్మురేపుతున్న కోర్ట్ డ్రామాలు.



ఓటీటీల్లో సినిమాలు చూడటానికి ప్రేక్షకులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. కొత్త సినిమాలను థియేటర్స్ లో ఎంజాయ్ చేస్తూనే.. ఓటీటీల్లో విడుదలయ్యే సినిమాల పట్ల కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ఇక ఓటీటీ అభిమానులను ఆకట్టుకునేలా.. పదుల సంఖ్యలో సినిమాలు ప్రతివారం విడుదల అవుతున్నాయి. ఇక ఈ వారం సంక్రాంతి సినిమాలు ఓటీటీల్లోకి రానున్నాయి. ముందుగా రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమా ఓటీటీలో విడుదల కానుంది. జియో హాట్ స్టార్ లో రాజా సాబ్ సినిమా విడుదలకానుంది. ఇక ఓటీటీల్లో ఎన్నో రకాల సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. హారర్, థ్రిల్లర్, రొమాంటిక్ సినిమాలు ప్రేక్షకులను కవ్విస్తున్నాయి. అలాగే ఇప్పుడు ఓ కోర్ట్ డ్రామాలు ఓటీటీని షేక్ చేస్తున్నాయి.సోనీ లివ్ ఓటీటీలో దూసుకుపోతున్న ఈ సిరీస్ లు ఆడియన్స్ ను కట్టిపడేస్తున్నాయి. ఈ టాప్ సిరీస్ ల్లో ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతున్నాయి. మొదటిది కోర్ట్ కచేరీ ఇది సోనీ లివ్‌లో విడుదలైన వెబ్ సిరీస్. ఇందులో కాస్త కామెడీ కూడా ఉంటుంది. ఇది 13 ఆగస్టు 2025న విడుదలైంది. ఇది ×వీణఎలో 7.1 రేటింగ్ సొంతం చేసుకుంది. మరొకటి రైజింగ్‌హాని జం రైజింగ్‌హాని ఇది సోనీ లివ్ లో స్ట్రీమింగ్ అవుతున్న సిరీస్. ఇది ఒక చట్టపరమైన పోరాటం మధ్యతరగతి అమ్మాయి వృత్తిరీత్యా న్యాయవాది. ఆమె పేరు మాయా అహుజా. ఆమె కూడా వింత పరిస్థితులను ఎదుర్కొంటుంది. సమృద్ధి దివాన్, వైభవ్ రాజ్ గుప్తా, గుల్ పనాంగ్ ప్రధాన పాత్రల్లో నటించారు. వికాస్ బహల్ దర్శకత్వం వహించారు. 2022లో విడుదలైన ఈ సిరీస్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈశ్వర్ నివాస్ దర్శకత్వం వహించిన యువర్ హానర్ సిరీస్ కూడా మంచి రెస్పాన్స్ వస్తుంది. జిమ్మీ షెర్గిల్, మితా వశిష్ట్, యశ్పాల్ శర్మ కీలకపాత్రలు పోషించారు. మొత్తం 22 ఎపిసోడ్లు ఉన్నాయి. దీనికి ×వీణఎలో 7.2 రేటింగ్ లభించింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794